దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 209 | ది. 25-10-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 209 | Date : 25-10-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


# ఘోర రోడ్డు ప్రమాదం





**రాంగ్ రూట్లో వచ్చిన బైక్ ఢీ కొట్టడంతో ప్రైవేట్ ట్రావెల్స్ అగ్నికి ఆహుతి..**



**20 మంది మృతి ...మరికొందరికి ప్రమాదస్థితి**



**కర్నూలు,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు ప్రమాద ఘటన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్‌కి సంబంధించిన వి.కావేరి ఏసీ స్లీపర్ ట్రావెల్స్ బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయింది. బైక్ ఢీకొనడంతో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన వ్యక్తి పేరు శివశంకర్‌గా తెలుస్తోంది.

**సీఎం తీవ్ర దిగ్భ్రాంతి..**దుబాయ్ నుండి టెలీకాన్ఫరెన్సు నిర్వహించి తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని ఆదేశం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న హోం మంత్రి అనిత, డిజిపి మరియు జిల్లా కలెక్టర్ హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నేటి తెల్లవారు జామున కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ఘోర అగ్ని ప్రమాదానికి గురై పలువురు మరణించడం, మరికొంత మంది తీవ్రగాయాలు పాలు కావడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన అక్కడ నుండే రాష్ట్ర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. హోంమంత్రి, రవాణా శాఖ మంత్రి, సీఎస్, డీజీపీ, స్థానిక డీఐజీ, జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులు మరియు బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతుల సంఖ్య పెరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని, మృతదేహాలను గుర్తించి కుటుంబాలకు అప్పగించాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, ఘటనపై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలంటూ సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కర్నూలు ప్రమాదం.. ఒకే కుటుంబంలో నలుగురు మృతి



కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదంలో తమ వారిని కోల్పోవడంతో బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇక నెల్లూరు చెందిన ఓ కుటుంబం కూడా మంటల్లో సజీవదహనం అయ్యింది. జిల్లాలోని గోళ్లవారిపాలెంకు చెందిన గోళ్ల రమేష్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలతో బెంగళూరులో స్థిరపడ్డాడు. అయితే ఇటీవల రమేష్ తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళ్లి.. గత రాత్రి కావేరి ట్రావెల్స్ బస్సులో బెంగుళూరుకు పయనమయ్యాడు. కానీ తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో రమేష్, అతడి భార్య, ఇద్దరు పిల్లలు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనతో రమేష్ సొంతూరు గోళ్లవారిపాలెంటో విషాదఛాయలు అలముకున్నాయి.



**హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లిన రవాణా శాఖ మంత్రి..** బస్సు ఘోర ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి హుటాహుటిన ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేసిన ఆయన, ఈ ఘటన హృదయ విదారకమని పేర్కొన్నారు. క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగంగా చేపట్టాలని రవాణా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలని, ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. మృతుల వివరాలు త్వరగా గుర్తించి వారి కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని సూచించారన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యశాఖకు సూచనలు జారీ చేశారన్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని, అన్ని జిల్లాల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖను ఆదేశించారు. ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమై ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు.

**బాదిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం శాఖ మంత్రి హామీ..** రాష్ట్ర హోం మరియు విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనిత కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు మృతి చెందడంపై ఆమె తీవ్ర విచారం తెలిపారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇలాంటి దుర్ఘటన జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్న హోం మంత్రి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారికి అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన వ్యవసాయ శాఖ మంత్రి..** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బస్సు ఘోర అగ్నిప్రమాదంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాల్సిందని అధికారులు ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన ఆయన, మృతుల కుటుం బాలకు సంతాపం తెలియజేయగా, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించే విధంగా తగు భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

**దుబాయ్ పర్యటనలోనున్న రహదారులు & భవనాల శాఖ మంత్రి తీవ్ర విచార వ్యక్తం..** కర్నూలు జిల్లాలో బస్సు పూర్తిగా దగ్ధమైన ఘటనపై దుబాయ్ పర్యటనలోనున్న రాష్ట్ర రహదారులు & భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దుబాయ్ నుంచే జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తక్షణ మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైతే వారిని హైదరాబాద్‌కు తరలించాలని మంత్రి ఆదేశించారు.

# అడవులు జాతి సంపద... ప్రతి అంగుళం అమూల్యం

- అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించం
- శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక
- దేశ అవసరాలకు తగిన కలప రాష్ట్రం నుంచి అందిద్దాం
- ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి
- అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలి
- గ్రేట్ గ్రీన్ వాల్ రాష్ట్రానికి వరం కావాలి
- అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం
- రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల వర్క్ షాప్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

IN THE COURT OF THE HON'BLE
I ADDITTIONAL CIVIL JUDGE
(SENIOR DIVISION)
AT VIJAYAWADA
E.P. No. 6 of 2022
In
O.S. No. 270 of 2012
Between :-
Gubbala Venkateswara Rao
... DHR/Plaintiff
And
1. Kona Srinivas
2. Kona Sriram
... JDRs/Defendants
1. Kona Srinivas,
S/o. Late Venkata Narayana,
Door No. 40-15-2,
House No. 106, 4th Floor,
Green Lands Hotel Road,
Braundavan Colony, Labbipet,
Vijayawada-10.
2. Kona Sriram,
S/o. Late Venkata Narayana,
Door No. 40-15-2,
House No. 106, 4th Floor,
Green Lands Hotel Road,
Brundavan Colony, Labbipet,
Vijayawada-10.
పై నెంబర్ గల దావా నందు డిక్రీ అమలు పరుచుటకు పైన తెలిపిన ప్రతివాదులకి సమన్లు అందజేయు నిమిత్తం ది. 28-10-2025 తేదీన కోర్టు వారు వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల వారిపై పరోక్షమందు సదరు పై దావా తీర్మానం కాబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం)
ఇట్లు
M. Kanaka Chari (Balu)
Advocate
D.No. 28-9-5, 1st Floor,
Jaleel Street, Arundalpet,
Vijayawada-520 002.
Cell : 9393410716
24-09-2025





**విజయవాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** అడవులు జాతీయ ఆస్తి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. అడవుల రక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అడవులను రక్షించుకునే విషయంలో రాజకీయలకు తావుండదు. రాజీకి తావుండదు. అడవులు జాతి సంపద, ప్రతి అంగుళం అమూల్యం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు అడవుల రక్షణ విషయంలో మార్గదర్శకం చేస్తున్నారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులు కూడా అటవీ భూములను రక్షించే విషయంలో పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అటవీ శాఖ మంత్రిగా ఉన్న వ్యక్తే తన సొంత ఇలాకాలోని అటవీ భూములను ఇష్టానుసారం ఆక్రమించుకుంటే, అప్పటి వ్యవస్థలో అధికారులు ఎందుకు మిన్నకుండిపోయారో నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. అలాంటి తప్పిదాలు కూటమి ప్రభుత్వంలో జరగడానికి వీల్లేదని, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా అటవీ భూమి అంగుళం కబ్జా అయినా వేగంగా స్పందించాల్సిన బాధ్యతను అటవీ అధికారులు తీసుకోవాలని చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండల, కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన రాష్ట్ర స్థాయి అటవీ అధికారుల రెండు రోజుల వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అడవుల సంరక్షణ, భవిష్యత్తు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "అటవీ శాఖలో విభిన్నమైన బాధ్యతలు పంచుకోవడానికి సరిపడినంత సిబ్బంది లేరని ప్రతి సమీక్షలోనూ అధికారులు నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ సమస్య అధిగమించడానికి ఉన్న మార్గాలను కేబినెట్ ముందు ఉంచాం. సిబ్బంది నియామకం వ్యవహారంలో పూర్తి స్థాయి పారదర్శకత పాటించాలి. ఎలాంటి సిఫార్సులకు తావివ్వవద్దు. అడవుల్ని సంరక్షించాలంటే అటవీ శాఖ అధికారుల భద్రత ప్రధానమైనది. అటవీ సిబ్బంది భద్రత పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి స్పష్టతతో ఉంది. విధి నిర్వహణలో ఉన్న అధికారులను ఇబ్బందిపెట్టినా, దాడులకు పాల్పడినా అది ఏ స్థాయి వ్యక్తులైనా వారిని ఉపేక్షించం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. విధి నిర్వహణలో ఇబ్బందులు ఉంటే వ్యక్తిగతంగా నన్ను కలిసి సమస్యను చెప్పండి. శ్రీశైలం ఘటన నా దృష్టికి వచ్చిన వెంటనే నిజానిజాలు తెలుసుకున్నాను. సిబ్బందికి తగిన న్యాయం జరిగేలా చూశాం. విధి నిర్వహణ విషయంలో ఎలాంటి భయాలకు తావివ్వవద్దు. రాష్ట్రవ్యాప్తంగా 22 శాతం భూ భాగంలో నోటిఫై చేసిన అడవులు ఉన్నాయి. డి-నోటిఫై చేసిన దానితో కలిపితే మొత్తం 31 శాతంగా ఉండవచ్చు అని అంచనా. అయితే ఉన్న అడవుల్లో ఎంత పచ్చదనం ఉంది? ఆక్రమణల నేపథ్యంలో ఎంత శాతం అడవులు మిగిలాయి అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. దీనిపై సమగ్ర సర్వే చేసి ఇతర శాఖలను సమన్వయం చేసుకుని అటవీ భూములను స్వాధీనం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలి. ఆక్రమణలు ఎక్కడ ఉన్నా, చేసింది ఎవరైనా ఉపేక్షించవద్దు. 2047 నాటికి రాష్ట్ర భూ భాగంలో 50 శాతం పచ్చదనంతో నిండేలా పని చేయాలి. దీనికి ప్రజల భాగస్వామ్యం అవసరం. భావితరాలకు పచ్చదనాన్ని పెంపొందించేలా చైతన్యవంతులను చేస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలం.

**గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్... గొప్ప ప్రయత్నం..** 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం మనది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంత రక్షణకు మడ అడవుల పెంపకం ప్రధానం. తీరం వెంబడి ఖాళీ ప్రదేశాల్లో తాటి చెట్లు, పాల్మిరా, పాడనస్ వంటి తీర ప్రాంత జాతుల మొక్కలు పునరుద్ధరణపై దృష్టి సారించి ఆకు పచ్చని గోడ నిర్మాణానికి కాల వ్యవధి పెట్టుకుని పని చేద్దాం. దీని వల్ల తీర ప్రాంతాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారికి బతుకు భరోసా లభిస్తుంది. అలాగే తుపాన్లు, సునామీల వంటి విపత్తుల నుంచి సహజ సిద్ధమైన రక్షణ పొందవచ్చు. సముద్ర జీవ జాతులను కాపాడవచ్చు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో తీర ప్రాంతం

# అర్హులైన వారందరికీ ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇస్తాము

-రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి





**అమరావతి,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి వర్గ ఉప సంఘం సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు, సెంటున్నర స్థలాలని నివాస యోగ్యం కాని, నిర్మాణాలకు అనువుకాని ప్రాంతాల్లో స్థలాలను ఇచ్చి ప్రజలకు గుదిబండల్లా మార్చడం జరిగిందన్నారు. ఎక్కడైతే నిర్మాణాలు జరుగలేదో అటు వంటి లేఅవుట్లలో లబ్దిదారులను ఒప్పించి చట్టపరంగా వాటిని రద్దుచేసి వారికి మళ్లీ రెండు, మూడు సెంట్లు ఇచ్చే అవకాశాన్ని నేటి సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. చాలా చోట్ల ఈ లేఅవుట్ల నిర్మాణాలకై ప్రైవేటు భూములను సేకరించి, భూ యజమానులకు సొమ్మును చెల్లించడ పోవడం వల్ల లబ్దిదారులకు పట్టాలను కూడా అందజేయడం జరుగలేదన్నారు. అదే విధంగా భూ యజమానులకు డబ్బులు కూడా అందక పలు ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించి ఏ విధంగా లబ్దిదారులకు న్యాయం చేయాలనే కోణంలో మంత్రి వర్గ ఉప సంఘం సమావేశంలో సుదీరంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కూడా మరోకసారి సమావేశాన్ని నిర్వహించిన తదుపరి మంత్రి వర్గ ఉప సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రణాకపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో లీగల్ గా ఉన్న అడ్డంకులను అధిగమించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించేందుకు అడ్వకేట్ జనరల్ తో సంప్రదిస్తామని, వారి అభిప్రాయ తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తగు నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే స్థలాల్లో ఇళ్లు కూడా కట్టించే విధంగా తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## తొలి కొబ్బరికాయ కొట్టిన టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి సెంట్రలైజ్డ్ ఏసి కార్యాలయంలో వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు తొలి కొబ్బరికాయ కొట్టి తొలి అడుగు పెట్టారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు దంపతులు మలి అడుగు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుద్దయ్య), సహకార సంఘ అధ్యక్షులు బద్రీనాథ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఏ శివ బాజీ, గ్రామ పార్టీ అధ్యక్షులు కే శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాం రాంబాబు, కలగర టిడిపి పార్టీ సీనియర్ నాయకులు గడిమెళ్ళ భాస్కరరావు,ఏ మల్లి,గిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అధికారం ఉన్నా లేకున్న పేదలకు భరోసాగా మేముంటాం



**విస్సన్నపేట,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వితంతువులు, వృద్ధులు,కిడ్నీ వ్యాధిగ్రస్తులకు బియ్యం ప్యాకెట్లు అందించినట్లు వైసీపీ బీసీ నాయకులు బోనం మహేశ్వరరావు, గంజిన బోయిన సాంబశివరావులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అధికారం ఉన్నా లేకున్న పేదలకు వెన్నుదన్నుగా ఉంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సానం శ్రీనివాస రావు( నిజం శ్రీను), వార్డు మెంబర్ సీతారామయ్య,సతీష్,పోతురాజు శ్రీను,పిల్లి రాంబాబు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారుడుని సత్కరించిన ఎమ్మెల్యేకృష్ణప్రసాద్



**పెడన,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయిలో పసిడి వెండి పతకాలను సాధించిన పెడన పట్టణ వాసి వరదా భీమేశ్వరావు ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం సత్కరించారు. ఇటీవల బెంగళూరులో జరిగిన కర్ణాటక పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పెడన పట్టణానికి చెందిన వరదా భీమేశ్వరావు మూడు గోల్డ్ మెడల్స్ ఒక సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణానికి విచ్చేసిన భీమేశ్వరావు ను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో 65 సంవత్సరాల వయస్సులో కూడా భీమేశ్వరావు గోల్డ్ వెండి పతకాలను సాధించడం రాష్ట్రానికి ముఖ్యంగా పెడన పెడన పట్టణానికి గర్వకారణంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య కమ్మగంటి వెంకటేశ్వరరావు తమ్మా భీమయ్య, బట్ట శంకరరావు ఖలీల్ భాషా తదితరులు పాల్గొన్నారు

## వయస్సు మళ్లిన వారికి రాత పరీక్షలా..!

- ఉద్యోగం లో చేరిన 30 యేళ్ల తరువాత అర్హత పరీక్షలా
- టెట్ పరీక్ష పై సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి
- హడావుడిగా టెట్ నోటిఫికేషన్ జారీ చేయడం అన్యాయం.. దీనిని తక్షణమే నిలుపుదల చేయాలి
- ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ప్రస్తుత పరిస్థితులు చక్కదిద్దాలి
- రాష్ట ప్రభుత్వానికి డాక్టర్ డి శ్రీను విజ్ఞప్తి



**విజయవాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఇటీవల సుప్రీంకోర్టు సెప్టెంబర్ ఒకటో తేదీన జారీ చేసిన తీర్పు ప్రకారం దేశంలో ఉపాధ్యాయులు అందరు టెట్ పరీక్ష పాస్ కావాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని దేశవ్యాప్తంగా కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాలు. రివ్యూ పిటిషన్ దాఖలు చేశాయి. ఇటీవల ముఖ్యమంత్రి తో జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో కూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులకు సూచించారు. ఈ పరిస్థితుల లో ఎటువంటి చర్చల కు ఆస్కారం ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ టెట్ పై నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమని 50 ఏళ్లు పైబడిన వారు ఈ వయసులో పరీక్షలకు సన్నద్ధం అయి ఉత్తీర్ణత సాధించాలని లేకుంటే పదోన్నతి అర్హతలను కోల్పోతారని నిర్దేశించడం. సహజ న్యాయ సూత్రాల కు విరుద్ధమని కావున ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకొని 2010 కి ముందు నియామకమైన వారిని టెట్ నుండి మినహాయిస్తూ సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ డి. శ్రీను, పి వెంకటేశ్వరరావు లు రాష్ట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# అధైర్య పడొద్దు.. అన్నదాతకు అండగా ఉంటాం

- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం
- పంట పొలాల్లో దిగి పరిశీలించిన మంత్రి సుభాష్
- సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు
- రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



**కె.గంగవరం,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానల కారణంగా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంటలు, నీట మునిగి నేలమట్టమయ్యాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పంట పొలాలను మంత్రి సుభాష్ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దు.. కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. ఎంతమంది రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకున్నారో తెలుసుకొని ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 36,511 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 2,056 ఎకరాల్లో పంటలు పడిపోయినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశ వరకు ఉన్నాయన్నారు. అకాల వర్షాల కారణంగా రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ సీజన్లో పంట అంచనా దిగుబడి సుమారు 1.49 లక్ష మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే 68 పీపీసీలు (PPCs) ద్వారా ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ఈ అక్టోబర్ 27 నుండి నవంబర్ 10 వరకు ప్రారంభమయ్యే అవకాశం ఉందని మంత్రిమంత్రి సుభాష్ వెల్లడించారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

# 28 ప్రజా ఉద్యమానికి సిద్ధం కండి ప్రజలకు పిలుపు

### -మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి





**కాకినాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాకినాడ స్మార్టు సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధ్యర్యంలో శుక్రవారం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ లో కోటి సంతకాల ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమం కోటి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణ ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రజా డబ్బుతో నిర్మాణం ప్రారంభమైన పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ మేనేజ్మెంట్కు అప్పగిస్తూ,పబ్లిక ప్రైవేట్ పార్టనర్షిప్(పీపీపీ) మోడల్లో నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల నుంచి వైద్య నిపుణుల వరకు అందరిలోనూ ఈ నిర్ణయం ఆందోళన రేపుతోంది. ఈ అడుగును తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం ఉండడం వల్ల తీసుకోవాల్సిన ప్రయోజనకరమైన సంస్కరణగా అధికారపక్షం పేర్కొంటోంది. ప్రతిపక్ష వైసీపీ మాత్రం దీన్ని ప్రజల ఆస్తులను ప్రైవేటు చేతుల్లో పెట్టి సామాన్యులకు వైద్య విద్యను, ఆరోగ్య సేవలను అందని ద్రాక్షగా మార్చే ద్రోహాత్మక చర్యగా విమర్శిస్తోంది. మాజీ మేయర్ కాకినాడ సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్ మాట్లాడుతూ, జగన్ కాలంలో వైద్య కళాశాలలు పేదల కలలు నెరవేర్చాయని నేడు ఆ కలలపై ప్రైవేటు ముఠాలు దాడి చేస్తున్నాయని అన్నారు. ఇది వైద్య రంగంపై దాడి కాదని %-% ప్రజల హక్కులపై దాడి అన్నారు. కాకినాడ అర్బన్ దవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి(కుమార్) మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్. జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు. మాజీ కార్పొరేటర్ కిషోర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదలకు వైద్య విద్య ద్వారం తెరిచిందని అయితే చంద్రబాబు ఆ ద్వారం మూసేశాడని. వైద్య విద్య అంటే సేవ, దాన్ని వ్యాపారంగా మార్చడం పేదల భవిష్యత్తుపై దాడి గానే రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లు ప్రయివేట్ చేస్తే దాని అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రులలో కూడా ఉచిత వైద్యం అందుబాటులో ఉండదని దాని ఫలితంగా పేదలకు ఉచిత వైద్య సేవలు దూరమై ఆర్థిక భారం కలుగుతుందని కేవలం పేద,మధ్య తరగతి వైద్య విద్యార్థులే గాకుండా సామాన్య ప్రజలు కూడా ఈ ప్రయివేటీకరణతో నష్టపోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సిటీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ మాజీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి,కాకినాడ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందరి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజీ,మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్ కుమార్( బన్నీ), కంపర బాబి , సంఘాని నందం,యార్లగడ్డ లక్ష్మి శ్రీరామచంద్రమూర్తి,ఖాళీద్ బిన వలి, బషీరుద్దీన్ ,ఆలీ, బెజ్జంగి సుధాకర్. వరిపల్లి కృష్ణవేణి,దాకరపు వరప్రసాద్ సంగాని నందం,పంతాడి బ్రహ్మానందం,తదితర వైస నాయకులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడింది

- ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ను నమ్మి ప్రజలు ఎన్నడూ లేని మెజారిటీ ఇచ్చారు
- అయినా నియోజకవర్గంలో ఎక్కడ సమస్య అక్కడే ఉన్నాయి
- గడచిన ఆరున్నరేళ్ళలో ప్రధాన సమస్యగా ఉన్న రహదారుల అభివృద్ధి జరగలేదు
- కందులపాడు వద్ద బుడమేరు వాగుపై కూలిపోయిన వంతెన అలాగే వదిలేశారు
- నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు నోరు మెదపటంలేదు
- కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ నాయకులకు విలువే.....లేదు
- అభివృద్ధి మంత్రంతో రెండోసారి ఎమ్మెల్యే అయిన వసంత చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి?
- ఎమ్మెల్యే స్థానికేతర్లు కాబట్టే ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు
- "సేవ్ మైలవరం" నినాదంతో అఖిలపక్షంతో నవంబర్ 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నాము
- మీడియా సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి పులిపాక ప్రకాష్ బాబు



**జి.కొండూరు,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిపోయిందని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి, జి.కొండూరు గ్రామానికి చెందిన పులిపాక ప్రకాష్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులిపాక ప్రకాష్ బాబు మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఐదేళ్లపాటు పనిచేశారని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు కావస్తుందని ఈ ఏడు సంవత్సరాలలో మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు వసంత కృష్ణ ప్రసాద్ ను నమ్మి రెండవసారి ఆయనకు నియోజకవర్గంలో ఎన్నడూ లేని మెజార్టీని అందించారని పులిపాక గుర్తుచేశారు. నియోజకవర్గంలో మూడు నాలుగు ప్రధాన సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించలేక పోతున్నారని ఆరోపించారు. జి.కొండూరు నుంచి గంగినేనిపాలెం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి, కందులపాడు అడ్డరోడ్డు నుంచి గణపవరం మీదుగా వెల్వడం అడ్డరోడ్డు వరకు అలాగే మైలవరం నుంచి నూజివీడు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. అభివృద్ధి మంత్రంతో రెండోసారి ఎమ్మెల్యే అయిన కృష్ణ ప్రసాద్ ఈ మూడు రహదారులను అభివృద్ధి చేయడంలో వెనుకపడ్డారని అన్నారు. జి.కొండూరు మండలంలోని కందులపాడు వద్ద బుడమేరు వాగుపై కూలిపోయి వంతెన స్థానం లో తిరిగి కొత్త వంతెన నిర్మించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో వీ టీ పీ ఎస్ బూడిద సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్యే అవసరమైతే కోటి రూపాయలకు పైగా తన సొంత డబ్బులు ఇస్తానని చెప్పడం జరిగిందని అదే డబ్బులతో బుడమేరువాగుపై వంతెన నిర్మించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడ్ మార్నింగ్ సీఎం పేరుతో జనసేన పార్టీ తరపున రోడ్లపై గుంతలు పూడ్చిన విషయాన్ని ప్రకాష్ గుర్తు చేశారు. స్థానికేతర్లు కాబట్టే ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, సమస్యలపై ఎమ్మెల్యే ని కలవాలంటే ప్రజలు ఐతవరం లేదా గొల్లపూడి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు ప్రతిపక్ష వైసీపీ నాయకులు కనీసం నియోజకవర్గం అభివృద్ధిపై నోరు మెదపడంలేదని, కనీసం ఎమ్మెల్యే ని ప్రశ్నించడం లేదన్నారు. ఇక జనసేన పార్టీ నాయకులకు కూటమి ప్రభుత్వంలో విలువే లేదన్నారు.

**"సేవ్ మైలవరం" నినాదంతో నవంబర్ 7వ తేదీ అఖిలపక్షం నేతలతో నిరసన దీక్ష:** మైలవరం నియోజకవర్గాన్ని కాపాడుకోవడం కోసం "సేవ్ మైలవరం" నినాదంతో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలను కలుపుకొని నవంబర్ 7వ తేదీ జి.కొండూరు మండల కేంద్రంలో నిరసన దీక్ష చేపట్టబోతున్నట్లు పులిపాక ప్రకాష్ బాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తాను చేపట్టబోయే నిరసన దీక్షకు అఖిలపక్ష నేతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా సానా సతీష్ బాబు ప్రజా దర్బార్

**కాకినాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** "సమస్య మీది... పరిష్కారం మాది" అనే నినాదంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. శుక్రవారం నిర్వహించిన 26వ ప్రజా దర్బార్ కార్యక్రమానికి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలో గల రాజ్యసభ సభ్యుల కార్యాలయంలో జరిగిన ఈ ప్రజా దర్బార్లో అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపట్టినట్లు కార్యాలయ ఇన్ఛార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి..



**కాకినాడ/పెద్దాపురం,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానము నకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మాందేటి సీతారామ మూర్తి కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. వీరికి ఈవో విజయలక్ష్మి నేతృత్వంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి,తదుపరి వేదమంత్రాలతో ఆలయ అర్చకులు ఆశీర్వాదం,శ్రీ అమ్మవారి శేష వస్త్రములు,అమ్మవారి వారి చిత్రపటం,ప్రసాదం అందించారు. వీరితో పాటుగా,పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జి. చంద్ర మల్లేశ్వరి,వారి సిబ్బంది ఉన్నారు.

## పెట్రోల్ బంక్, రేషన్ షాపులు తనిఖీ చేసిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి





**విస్సన్నపేట,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో నూజివీడు రోడ్డులో పెట్రోల్ బంక్ రేషన్ షాపులను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో పి.వెంకటనారాయణ



**కోటనందూరు,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** కోటనందూరు మండలంలో ఆయా గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసి సచివాల సిబ్బందితో కొన్ని సూచనలు సలహాలు నివృత్తి చేసి ఆలస్యంగా వచ్చినటువంటి ఉద్యోగులకు సస్పన్స్ వేటు తప్పదని హెచ్చరించారు. సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పిడబ్ల్యుసి ద్వారా నిర్మించ బడ్డ వర్మి కంపోస్టు ను పరిశీలించి సూచనలు సలహాలు అందించారు. అదే మాదిరే ప్రభుత్వం నిర్మించిన ఆధార్ అప్డేట్ కార్యక్రమం సాయి స్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ పరిశీలించి ప్రతి ఒక్కరూ ఒకటో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్నటువంటి పిల్లలకు ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని నిబంధనను వారికి సలహాలు ఇచ్చారు. గ్రామ సచివాలయ సిబ్బందితో వారి పనితీరును పరిశీలించి రికార్డు పరిశీలించి వారి వేరు సందేశాలను వింటూ పరిష్కరించారు. ఆయా గ్రామం మండలంలో ఆయా గ్రామాలలో పనిచేస్తున్నటువంటి గ్రామ సచివాల సిబ్బందిని మందలించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## జయలక్ష్మీ సొసైటీ చైర్మన్ గా యర్రపోతు నాగేశ్వరరావు



**పెడన,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** పట్టణంలోని జయలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ గా యర్రపోతు నాగేశ్వరరావు నియమితు లయ్యారు ఈ మేరకు సహకార శాఖ స్పెషల్ సెక్రటరీ బి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపికి చెందిన నాగేశ్వరరావు పట్టణంలోని కాపుల వీధికి చెందిన నాయకుడు. అలాగే సభ్యులుగా బూసం డోలాంబ( టీడీపీ )కూనపరెడ్డి రంగయ్య నాయుడు (జనసేన ) నియమితులయ్యారు. ఈ సొసైటీ డిపాజిట్ల సేకరణలో అగ్రగామిగా ఉంది. సొసైటీలో సభ్యులుగా ఉన్న రైతులకు తమ వంతు సేవలు అందిస్తామని నాగేశ్వరరావు వార్తా ప్రభ ప్రతినిధికి తెలిపారు. త్రిసభ్య కమిటీ నియామకం పట్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య హర్షం ప్రకటించారు.

# యాదవుల సదర్ మన రాష్ట్రానికే ఖదర్

● కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ కురుమ యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సదర్ సమ్మేళనంలో పాల్గోని దున్నరాజుల ప్రదర్శనను వీక్షించారు. అనంతరం సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆచార సంప్రదాయాలతో మాజీ ఎమ్మెల్యే ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కులవృత్తులా కుటిర పరిశ్రమ అని కొనియాడారు. యాదవ సోదరులు దున్నరాజులను పూజించి పాడి పశు సంపదను సంరక్షించుకొని ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన బాల్యం, తన జీవన విధానంగా అన్ని కులాలతో ముడిపడిఉందని సదర్ సమ్మేళనంలో గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో లింగం యాదవ్, బాలరాజ్, మోటే శ్రీనివాస్ యాదవ్, నవీన్ కురుమ, శ్రీకాంత్ యాదవ్, సాయి, అశోక్, కిరణ్ యాదవ్, అంజప్ప, రవి, తిరుమలయ్య మరియు కాలనీవాసులు యాదవ్ సంఘ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా సానా సతీష్ బాబు ప్రజా దర్బార్



**కాకినాడ:అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** "సమస్య మీది... పరిష్కారం మాది" అనే నినాదంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోంది. శుక్రవారం నిర్వహించిన 26వ ప్రజా దర్బార్ కార్యక్రమానికి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలో గల రాజ్యసభ సభ్యుల కార్యాలయంలో జరిగిన ఈ ప్రజా దర్బార్‌లో అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపట్టినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ა ప్రజలలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రజాదర్బార్‌పై నమ్మకం పెరుగుతుందని, వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు తరలివచ్చిన తీరు దానికి నిదర్శనమని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు నూటన్ ఆనంద్, చింతపల్లి అర్జున్, డీఆర్‌యుసిసి సభ్యులు ముత్యాల అనిల్, జున్నూరు బాబి , ఐ టి డి పి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల నేపథ్యంలో రైతులు తగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి.



**చల్లపల్లి: అవనిగడ్డ: అక్టోబర్ 24(వార్తాప్రభ ప్రతినిధి)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో రైతులు తమ పంటను కాపాడుకునేందుకు తగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.మురళీకృష్ణ సూచించారు.మండల పరిధిలోని మేకా వారి పాలెం గ్రామంలో వారి పొలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 12519ఎకరాల్లో వివిధ పంటలు,11913 ఎకరాల్లో సాగులో ఉన్న వరి బిరుపొట్ట ,పాలుపోసుకునే దశలో ఉందని వరుసగా కురుస్తున్న వర్షాలకు, వాతావరణంలో మార్పులు కారణంగా చీడపీడల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.రైతులు సాధ్యమైనంత త్వరగా చేలల్లోని నీటిని బయటకు తీసి వేయాలని చెప్పారు.పంట ఆరోగ్య పరిస్థితిని గమనించి వ్యవసాయ అధికారులు సిఫారసు మేరకు తగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు,విగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు భూమా పుల్లారావు మరణం తీరనిలోటు : మారుబోయిన



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 24(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు భూమా పుల్లారావు ( 88 )శుక్రవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో ఆయన స్వగృహంలో కన్నుమూశారు. హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గా పనిచేస్తున్న భూమా అప్పనవీడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి 1994 లో పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం రిటైర్డ్ ఎంప్లాయిస్ గౌరవాధ్యక్షులు గా పనిచేస్తున్న భూమా ఇటీవల అస్వస్థతకు గురయ్యారు పుల్లారావు కు ఒక కుమారుడు ఉన్నాడు. భూమా పుల్లారావు మరణం పట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు.శనివరం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

# హైదరాబాద్ ను అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ దే

### బా.రా.స.సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (వార్తాప్రభ):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,భారాస అధినేత కేసీఆర్ శేరిలింగంపల్లి యువ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు.వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆయనకు శాలువాను అందించారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ తో కేసీఆర్ కొద్ది సేపు సరదాగా ముచ్చటించారు. శేరిలింగంపల్లిలోని కార్యక్రమాలు, పార్టీ విధానాలపై అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలోని పరిస్థితులను రవీందర్ యాదవ్ కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార శైలిని చర్చించారు. జూబ్లీహిల్స్ లో భారాస బంపర్ మెజార్టీతో గెలవబోతుందని రవీందర్ యాదవ్ గులాబీ బాస్ కేసీఆర్ కు వెల్లడించారు.అనంతరం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.హైదరాబాద్ ను అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్ దే అన్నారు.నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా జూబ్లీహిల్స్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు,రోడ్లు, డ్రైనేజీ,గ్రీనరీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ను ఆగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ప్రజల ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

# శిల్పారామంలో సందడిగా "గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025".

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 24 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందడిగా సాగుతుంది.ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజీ,గవర్నమెంట్ అఫ్ గుజరాత్ గుజరాత్ రాష్ట్రం నుండి విచ్చేసిన 80 చేనేత హస్త కళాకారులూ చేనేత హస్తకళా కళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు.అద్దాల సంచులు,బట్టలు,చీరలు,కాచ్వర్క్ చేసిన చీరలు,డ్రెస్ మెటీరియల్స్,చెక్క తో తయారు చేసిన గృహాలంకారాలు,మడ్ మిర్రర్ వర్క్,పటోళ్ల చీరలు,తంగలియా చీరలు,చున్నీలు,బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి.కుమారి పూజిత బందులు బృందం భరతనాట్య ప్రదర్శన,వర్ష పాండా బృందం ఒడిసి,సుచిస్మితా బృందం దాండియా నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.

# ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా రైళ్లు నడపాలి

### ట్రైన్ ట్రావెల్లర్స్ అసోసియేషన్అధ్యక్షులు, జెడ్ ఆర్ యూ సి సి మెంబర్ నూర్ అహ్మద్ అలీ

**మల్కాజిగిరి :అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చర్లపల్లి స్టేషన్ నగరానికి దూరంగా ఉండడం వల్ల స్టేషన్ చేరుకోవడానికి ప్రజా రవాణా సరిగా లేకపోవడం వల్ల జనాదరణ తక్కువై ప్రయాణికుల మన్ననలను పొందలేక పోతుంది. చర్లపల్లి నుండి కేవలం స్పెషల్‌రైళ్లు నడపడంతో సరిపోదు. కొన్ని రెగ్యులర్ రైళ్లు నడపాలి. కాజీపేట్, నల్గొండ వైపు వెళ్లే రైళ్లనే కాకుండా కర్నూల్, వికారాబాద్ వైపు వెళ్లే రైళ్లను ఇక్కడి నుండి ప్రారంభించాలి. 1:1 పద్ధతిలో కొన్ని రైళ్లు సికింద్రాబాద్‌డివిజన్ నుండి హైదరాబాద్ డివిజన్ మార్పులు చేయాలి. తుంగభద్ర, హాంద్రి. గోవా, లాంటి రైళ్లు కేవలం అర కిలో మీటర్ మాత్రమే సికింద్రాబాద్ డివిజన్ పరిధి లో ప్రయాణం చేస్తాయి. వాటిని హైదరాబాద్ డివిజన్ కుఇవ్వాలి. లేదా చర్లపల్లి నుండి ప్రారంభించాలి. సాధ్యమైనంత వరకు వికారాబాద్ వైపు వెళ్తున్నసికింద్రాబాద్ డివిజన్ రైళ్లను చర్లపల్లి నుండి. కాజిపేట్, నల్గొండ వైపు వెళ్లే అన్ని రైళ్లను సికింద్రాబాద్/ హైదరాబాద్/ లింగంపల్లి నుండి ప్రారంభించాలి. కర్నూల్‌వైపు వెళ్లే రైళ్లను కొన్ని చర్లపల్లి, సికింద్రాబాద్,నిజామాబాదు వైపు వెళ్లే రైళ్లను కాచిగూడ నుండి నడపాలి. ఇక టికెట్ విషయానికి వస్తే పది రూపాయలు ఎక్కువైనా నగర పరిధిలో సబర్బన్ సెక్షన్ ఎక్కడైనా దిగి విధంగా ఉండాలి. విజయవాడ నుండి చర్లపల్లి కానీ, మేడ్చల్ లింగంపల్లి, హైదరాబాద్, లేదా ఉందా నగర్ వరకు యం యం టి యస్ లేదా ఏదైనా అందుబాటులో వున్నా రైలు లో ప్రయాణం చేయడానికి వెసులుబాటు కలిగించేలా రైల్వే అనుమతి కోరాలి. మల్కాజ్ గిరి మీదుగా వచ్చి పోయే రైళ్లను నిమిషంపాటు ఆపాలి. నిజామాబాదు వైపు నుండి నల్గొండ, కాజీపేట్‌వైపు వెళ్లే అన్ని రైళ్లను కొత్తగా కట్టిన ఆర్ కే నగర్లో ఆపాలి. అలాగే లింగంపల్లి వైపు నుండి ఘట్కేసర్ వైపు వెళ్తున్న అన్ని రైళ్లను సుచిత్ర. నేరెడిమేట్ స్టేషన్లో ఆపితే ప్రయాణికులు తమ గమ్య స్థానాలు వెంటనే తక్కువ ఖర్చులతో చేరుకొంటారు. రైల్వేకు మంచిఆదరణ తో పాటు పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. లేకపోతె రైల్వే నరకం చూపిస్తుంది అనే విమర్శలువస్తాయి. ప్రజాభి ప్రాయం తెలుసుకొని రైళ్లను తగిన రీతిలో మార్పులు చేయాలనీ, కేవలం అభివృద్ధికాకుండ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా రైళ్లు నడపాలని ట్రైన్ ట్రావెల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, జెడ్ ఆర్ యూ సి సి మెంబర్ నూర్ అహ్మద్ అలీ రైల్వేకు విజ్ఞప్తి చేసారు.

# ఘనంగాఅమీన్ పూర్ లో సదర్

### పాల్గొన్న కార్పొరేటర్ లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్,బి. సి.నేత బేరి రామచంద్ర యాదవ్



**పటాన్ చెరువు, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పటాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ లో సదర్ కార్యక్రమం జరిగింది. ఈ సమ్మేళనంలో కార్పొరేటర్ లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, కుమార్ యాదవ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, బండారు పాండు రంగారావు యాదవ్, తోకల రాజు యాదవ్ మొదలగు నాయకులు పాల్గొన్నారు. యాదవులు సంఘటితంగా ఉండి విద్య, రాజకీయ రంగాలలో అభ్యున్నతి సాదించాలి అని, ముక్యంగా యువకులు చొరవతో ఉండి సంస్కృతీ సంప్రదాయాలతో పాటు అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేయాలని పరస్పర సహకారం తో పనిచేసి జాతి అభివృద్ధికి తోడ్పాడావాలెనని ఆకాంక్షించారు. అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలూ చేరుకోవాలనని ఆ శ్రీ కృష్ణ భగవానుడు బోదించిన గీతోపదేశం స్ఫూర్తిగా ఆదర్శంగా ఉండవలేనని కోరారు. ఈ కార్యక్రమం నిర్వహించిన యాదవ యూత్ మెండే కుటుంబ సభ్యులు ఆంజనేయులు, సుజాత అధిక సంఖ్యలో పాల్గొన్న ఇతర మహిళలను అభినందించారు.

## కొండలమ్మకు రూ.16.81లక్షల ఆదాయం...

**గుడ్లవల్లేరు: అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీల్లో భక్తులు వేసిన కానుకలను శుక్రవారం లెక్కించారు. మచిలీపట్నం భోగిరెడ్డిపల్లి గ్రూప్ సూపర్‌వైజర్ అరుణ పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగిందని ఆ దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు తెలిపారు. 39రోజులకు గాను రూ.16,81,420 ఆదాయం వచ్చిందన్నారు. ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మీ, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, మన్నెం వీర నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి ఎం.సి.పి.ఐ (యు)

**బెల్లంపల్లి అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి లో ప్రభుత్వ భూములను కాపాడలని బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్‌కి వినతిపత్రం అందచేశారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ఎం.సి.పి.ఐ (యు) పార్టీ డిమాండ్ చేసింది.ఈసందర్భంగా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కబ్జారాయులకు అడ్డు అదుపూ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశానవాటికలకూ కబ్జాదారులు వదలడం లేదని, సింగరేణి భూములు సహా ప్రభుత్వ భూములపై అక్రమ దండయాత్ర కొనసాగుతోందని విమర్శించారు.వారు పేర్కొన్నారు %-% "అధికారులు చూస్తూ ఉండటం చాలా బాధాకరం. ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించడంలేదు. ఇప్పటికైనా అధికారులు కబ్జాదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను రక్షించాలి. అదే స్థలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి. కబ్జాదారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి తోగరి రాహుల్, మేకల సన్నీ తదితరులు పాల్గొన్నారు....

## ఏఐసీసీ సెక్రటరీతో మారమోని శ్రీశైలం యాదవ్ భేటీ.



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా ఏఐసీసీ సెక్రటరీ, మాజీ ఎంపీ పి.విశ్వనాథన్‌ను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. యువజన కాంగ్రెస్ సభ్యులతో కలిసి నియోజకవర్గంలో చేపడుతున్న ప్రచారాన్ని వివరించారు. హస్తం పార్టీని జూబ్లీహిల్స్‌లో గెలిపించే దిశగా పనిచేయాలని విశ్వనాథన్ శ్రీశైలం యాదవ్ కు సూచించారు. ఇన్ ఛార్జి ఛైర్మన్, మంత్రులతో సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి శ్రీశైలం చేస్తున్న కృషిని విశ్వనాథన్ తెలుసుకుని అభినందించారు

## ఏకగ్రీవంగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ




**మల్కాజిగిరి :అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సమావేశం శుక్రవారం గాంధీ పార్క్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ 518/23 పాత కమిటీని కొనసాగించేందుకు మెజార్టీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో రానున్న రెండు సంవత్సరాలు పాటు ఇదే కమిటీ కొనసాగుతుంది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్. బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వై.విశాల్ యాదవ్, కోశాధికారిగా ఎం.డి. రెహమాన్, సలహాదారులుగా డి.మోహన్ రావు, జీ.సునీల్ రెడ్డి, కే.రాజేశ్వర్ రెడ్డి, బి.బిక్షపతి, టి.మాధవ రాయుడు, జి.సంగమేష్, గౌరవ అధ్యక్షులుగా డి. రవి కుమార్, ఉపాధ్యక్షులుగా, పవన్ కుమార్, మనోహర్, కె. సుబ్బారావు . కార్యదర్శులుగా లక్ష్మారెడ్డి, సుధాకర్, కుమ్మరి రాజు, కమిటీ సభ్యులుగా మహేందర్, నాగరాజు, ప్రభాకర్, ప్రశాంత్, సత్య నారాయణ, సంతోష్ కుమార్ తదితరులు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.బాలరాజు, వై.విశాల్ యాదవ్ లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేయనునట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా మల్కాజిగిరి సర్కిల్లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వారి సమస్య పరిష్కరించేందుకు ముందుంటామని వారు తెలిపారు. ఇప్పటికే మల్కాజిగిరిలో పని చేస్తున్నటువంటి విలేకరులకు ఈఎస్ఐ లాంటి ఆరోగ్య విధానాన్ని మొదటిసారి ప్రెస్ క్లబ్ అందించింది, అదే విధంగా ప్రమాదాలకు గురైన విలేకరులకు ఆర్థిక సహాయంగా నిలబడిందని, దీని కోసం అందరి సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి విలేకరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌గా కె.టి.సుధాకర్‌కి అదనపు బాధ్యతలు



**కాకినాడ, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి సుధాకర్‌కు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ పి సంతోష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సుధాకర్ ఇకపై కాకినాడ కార్పొరేషన్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు నిర్వర్తించనున్నారు. తదుపరి ఉత్తర్వుల జారీ అయ్యే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులు సుధాకర్‌ను కలిసి శుభాభినందనలు తెలిపారు. ఎస్ఇ పి వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి పృథ్వీ చరణ్, టిపిఆర్వో శైలజ ఇతర అధికారులు సుధాకర్‌ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బస్సు' దుర్ఘటనపై బాపట్ల ఎంపీ దిగ్భ్రాంతి



**బాపట్ల, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కర్నూలు ప్రమాద ఘటనపై బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే ఈ బస్సు ప్రమాదంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గానికి చెందిన పూసపాడు వాసి గన్నమనేని ధాత్రి (27) మృతి పట్ల బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సంతాపం తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

# ఎడిటోరియల్

## ఏపీకి అతి పెద్ద ముప్పు... అప్రమత్తం కావాల్సిందే !

ఏపీ విషయంలో ఒక పెద్ద అనుకూలత ఉంది. తరచూ దానిని మన పాలకులు గొప్పగా చెప్పుకుంటారు. దేశంలో గుజరాత్ తరువాత అతి పెద్ద తీర ప్రాంతం ఏపీకి ఉంది. తొమ్మిది జిల్లాలను ఆనుకుని వేయి కిలోమీటర్ల మేర సముద్ర తీరం ఉంది. ఇది అభివృద్ధి పరంగా ఏపీకి ఎంతో మేలు చేసేదిగా ఉంటుంది. ఎందుకంటే ఎక్కడైతే సముద్రతీరం ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుంది. ఇది చరిత్రలో రుజువు అయిన సత్యం. ఆ విధంగా ఏపీకి ఎంతో భవిష్యత్తు ఉంది. అయితే ఇదే సమయంలో ప్రతికూలత కూడా ఉంది. అదేమిటి అంటే ఇదే అతి పెద్ద తీరం వల్ల పెను ముప్పు అని అంటున్నారు. ఈ భూగోళం పెను తాపానికి గురి అవుతోంది. దాంతో పాటుగా ప్రకృతి పరంగా అనేక మార్పులు సంభవిస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, అధిక వర్షాలు తుఫానులు సునామీలు ఇలా ఎన్నో సవాళ్ళు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా తీర ప్రాంతం కలిగిన రాష్ట్రాలు ప్రాంతాలకు రాబోయే కాలం గడ్డు కాలం అని అంటున్నారు. తీవ్రమైన వాతావరణం మార్పులు పరిస్థితుల వల్ల సముద్ర మట్టం బాగా పెరుగుతోంది. దాని వల్ల తీరానికి భారీ కోతలు కూడా ఎదురవుతున్నాయి. ఇవన్నీ కూడా రానున్న రోజులలో మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. తీర ప్రాంతాలు కోతకు గురి కావడమే కాదు సముద్ర మట్టాలు బాగా పెరిగితే కనుక సమీపంలోని ప్రాంతాలు అన్నీ నీట మునుగుతాయి అంటున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న పెను ముప్పు అయినప్పటికీ దేశంలో ఉన్న తీర ప్రాంత రాష్ట్రాలకు గట్టి హెచ్చరికలుగా భావించాలని అంటున్నారు. ఇదే తీరున సముద్ర మట్టాలు పెరిగితే ఏపీలో ఏకంగా 282 తీర ప్రాంత గ్రామాలకు ప్రమాదకర ఘంటికలు మోగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ ముప్పు వల్ల ఈ ప్రాంతాలలో నివసించే ఏకంగా పది నుంచి పదిహేను లక్షల మంది ప్రజల జీవితాలు కూడా ఆందోళనలో పడతాయని అంటున్నారు. అందువల్ల వీరిని పెద్ద ఎత్తున రానున్న కాలంలో సురక్షితమైన ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజలను తరలించి వారికి వేరే చోటున శాశ్వతంగా ఉపాధి అవకాశాలు కల్పించడం అన్నది రాష్ట్ర ప్రభుత్వాలకు పెను సవాల్ గా మారనుంది అని అంటున్నారు. అయితే ఏపీ ప్రభుత్వానికి అధికారులు ఇచ్చిన నివేదికలు ఉన్నాయి. దాంతో ఏపీలో మొత్తం తీర ప్రాంతంలో 32 శాతం కోతకు గురి అవుతున్నట్లుగా గుర్తించారు అని అంటున్నారు ఏపీలో గతంలో పోలిస్తే ఇటీవల సంవత్సరాలలో పెద్ద ఎత్తున కోతలు తీరంలో కనిపిస్తున్నాయని చెబుతున్నారు. సముద్రపు అలల తాకిడితో పాటు ఆధునిక మానవ జీవితంలో జరుగుతున్న కార్యకలాపాల వల్ల కూడా తీరం ఒత్తిడికి గురి అవుతోందని అంటున్నారు. ఇక సముద్రాల నీటి మట్టం అంతకంతకు పెరిగిపోతోంది అని అంటున్నారు. తీరం కోతకు గురి అవుతోంది. దాంతో ఆయా ప్రాంతాలలో ఇక మీదట జన జీవనం కష్టతరం అవుతుంది. అందుకోసం అక్కడి ప్రజానీకం కోసం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇది ఒక దీర్ఘకాలిక ప్రణాళికగా చేయాల్సి ఉంటుంది అని అంటున్నారు. తీర ప్రాంతాలలో రక్షణ కోసం నిర్మాణాలు చేపట్టాలి, అలాగే కోతను వీలైనంత వరకూ తగ్గించేలా నివారణ చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇక ముంపు ప్రాంతాల ప్రజలకు శాశ్వత నివాసాలు కల్పించాల్సి ఉంది. వాతావరణంలో మార్పులు భారీగా చోటు చేసుకుంటున్న క్రమంలో ప్రభుత్వాలు ఈ విషయం మీద ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ లాంగ్ టెర్మ్ పాలసీలతో ముందుకు సాగాల్సి ఉంది అని అంటున్నారు.

## కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా ఎం.ఈ.ఓ. ఆధ్వర్యంలో పలు రకాల పోటీలు......



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 24(వార్త ప్రభ )** కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా పెనుగంచిప్రోలు మండల ఎంఈఓ డి రవీంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం కెవిఆర్ బాయ్స్ హైస్కూల్లో మండల లెవెల్ ఎస్సె రైటింగ్ ఎలక్ట్రిషన్ మరియు క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను కాన్స్టెన్సీ లెవెల్ పంపించడం జరుగుతుంది . మండల్ లెవెల్ గెలుపొందిన విద్యార్థులు వివరములు ఎస్సే రైటింగ్ ఎస్ సౌమ్య ఏ ఉదయ త్రివేణి ఎస్ నిత్య ఎలక్ట్రిషన్ లో ఎం విగ్నేశ్వరి ఆర్ పావని ఏ నందిని క్విజ్ లో ఆర్ పావని ఎం విగ్నేశ్వరి ఎస్ సౌమ్య ఈ విద్యార్థులను కాన్స్టెన్సీ లెవల్ పోటీలకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కెవిఆర్ బాయ్స్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జడేస్ ప్రభుదాస్.సి ఆర్ పి లు జొన్నలగడ్డ గోపాలరావు. బాబు మరియు జడ్పీ హైస్కూల్లో సోషల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## పావురం పాఠాలు



మనసులోని మత్సరము
తొలగితే సంబరము
జీవితమే అవుతుంది
కొంగ్రొత్త వత్సరము
నీచమే లోభత్వము
శ్రేష్టమే దాతృత్వము
సంస్కారము మకుటము
కల్గియున్న గౌరవము
అల్పబుద్ధులు మదిలో
త్రుంచాలి ఆదిలో

అప్పుడే సాధ్యమగును
లేనిచో కష్టమగును
కృతజ్ఞత వీడితే
బ్రతుకగును అధోగతే
అవగాహన లేమితో
కోల్పోకు మిత్రులను

–గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు, సెల్:9966414580.

# సాహిత్యం–దాని అనుబంధ రంగాల మధ్య దూరాన్ని తగ్గించమే ఈ ఉత్సవాల లక్ష్యం

### చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ అధ్యక్షుడు చిన్ని నారాయణరావు





**నెల్లూరు టౌన్ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాహిత్యరంగంలో నేడున్న ఏకాకితనాన్ని పోగొట్టి ఉమ్మడిలో వున్న హాయిని, సౌందర్యాన్ని వెలికి తియ్యడమే లక్ష్యంగా విజయవాడలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీవేత్త చిన్ని నారాయణరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మహా సంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో కృష్ణాతీరం–విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాల' కరపత్రాన్ని శు క్రవారం నెల్లూరు ఆదిత్య నగర్ లోని చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ కార్యాలయం లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ– సాహిత్యంతోపాటు దాని అనుబంధ రంగాల మధ్య దూరాన్ని తగ్గిస్తూ కళా సాంస్కృతిక రంగాలను ఒకే గొడుగు కిందికి తేవడం శు భపరిణామమన్నారు. సాంకేతిక విప్లవం నేపథ్యంలో కలయికలు కకావికలమైపోయిన పొడిబారిన సమాజంలో కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులు కలిసి ఒకచోట చేరి రెండు రోజుల పండుగను చేసుకోవడం సాహితీ ప్రపంచంలో ఒక చారిత్రాత్మక పరిణామమన్నారు. సాహిత్య, సాంస్కృతిక సమాజానికి ఒక గొప్ప వేడుకను, వేదికను అందిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ గారికి, మల్లెతీగ సాహిత్యసేవాసంస్థకు సాహితీ, సాంస్కృతిక సారథుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ, కార్యనిర్వాహక అధ్యక్షులు యేమినేని వెంకటరమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్లు మాట్లాడుతూ ఉత్సవాలకు నాలుగురాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందుల రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు గోవిందరాజు సుభద్రాదేవి, బొగ్గరపు రాధాకృష్ణ మూర్తి, వసుంధర, పి.పవన్ కుమార్ , పి.యం.పి పట్టణ అధ్యక్షుడు శాఖమూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

### మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

# "వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం" పై రూపొందించిన పోస్టర్ ఆవిష్కరణ

- ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ ఆర్ సిపి కోటి సంతకాల కార్యక్రమం
- ఈ నెల 28న ఉదయం 9 గంటలకు భవానీపురం బ్యాంక్ సెంటర్ వద్ద నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు వైసిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఘాటు వ్యాఖ్యలు







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కల్లబొల్లి కబుర్లతో,గ్రాఫిక్స్ తో కూటమి పరిపాలన చేస్తుంది, ప్రజలను మభ్యపెడుతున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా ప్రజలకు తమ ఖాతాలో నగదు జమకావడం లేదు. కూటమి అమలు చేసిన ఏ సంక్షేమ పథకంగా కూడా విజయవంతం కాలేదు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను నిలిపివేయాలి లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తాం అంటూ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయం నందు శు క్రవారం మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైయస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమం" పై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పశ్చిమలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దానిలో భాగంగానే ఈ నెల 28న ఉదయం 9 గంటలకు భవానీపురం బ్యాంక్ సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించి పాదయాత్రగా ఎమ్మార్వో కార్యాలయం వద్దకు వెళ్లి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, ఇతర పార్టీ ల వారు, ప్రజలు విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమలో ప్రతి డివిజన్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శరవేగంగా జరుగుంతుందని, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా బయటకు వచ్చి మద్దత్తు తెలుపుతున్నారన్నారు. గతంలో ఆంధ్ర రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజ్ లు ఉంటె జిల్లాకి ఒక మెడికల్ కాలేజ్ ఉండాలనే గొప్ప ఉద్దేశంతో జగన్ మోహన్ రెడ్డి స్థలాలు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించి ఎన్నికల ముందే 5 మెడికల్ కాలేజ్ లు ప్రారంభించి తరగతులు కూడా ప్రారంభించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభానికి చేరువలో ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు నిలిపివేశారన్నారు. కుట్రతో ప్రభుత్వ ఆస్తులను, వైద్య కళాశాలలను, ప్రభుత్వ వైద్యశాలలను అమ్మేందుకు పెత్తందారులతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసే విధంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఉచిత వైద్యాన్ని, ఉచిత విద్యను జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించారన్నారు. విద్యకు, వైద్యానికి డబ్బులు చెల్లించే విధంగా కూటమి పరిపాలన చేస్తుందని ఇది చాలా బాధాకరమన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించిన మహనీయుడు డా వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించడం లేదని, ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీని నిలిపివేస్తామని ధర్నా చౌక్ లో ధర్నాలు చేస్తున్నారన్నారు. పేద ప్రజలు ఎక్కడ వైద్యం చేయించుకోవాలని కూటమిని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఉచితంగా వైద్యం, వైద్య విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని గొప్ప ఉద్దేశంతో అన్ని వసతులతో జిల్లాకో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసారని కానీ నేడు కూటమి పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టి వాట్టన్నిటిని అమ్మేసే విధంగా వ్యవహరించడం చాల బాధాకరమన్నారు. కూటమి ప్రభుత్వం కళ్ళు తెరావాలని, ప్రజలకు ఉచితంగా విద్యను వైద్యనీ అందించాలనే తప్పనతో జగన్ మోహన్ రెడ్డి పని చేసినట్లు కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమానికి కూటమి బలికాకతప్పదన్నారు. ఇప్పటికే కూటమి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం లేదని, ఉచిత వైద్యం ను అందించడం లేదని, విద్యను అందించడం లేదని కల్లబొల్లి కబుర్లతో,గ్రాఫిక్స్ తో కూటమి పరిపాలన చేస్తుందని, ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా ప్రజలకు తమ ఖాతాలో నగదు జమకావడంలేదన్నారు. కూటమి అమలు చేసిన ఏ సంక్షేమ పథకంగా కూడా విజవంతం కాలేదన్నారు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను నిలిపివేయాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని కూటమిని హెచ్చరించారు.

# అధిక వర్షాల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్



**కోడూరు, అక్టోబర్ 24(వార్తా ప్రభ) :**భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో వరి పంట సాగు చేస్తున్న రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం శ్రీధర్ తెలిపారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ పొలములో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలి అని,ఎకరానికి 30 కిలోలు యూరియ, 15 కిలోలు పోటాష్ ఎరువులును చల్లాలని ఏవో అన్నారు. పాముపొడ తెగులు ఉధృతి ఎక్కువ రావడానికి అవకాశము ఉంటుందని,ఉధృతి ఎక్కువైతే మొక్కలు ఎండిపోతాయిఅని నివారణకు ప్రొపికోనజోల్ 1మి.లీ. లేక వాలిడామైసిన్ 2 మి.లీ. లేక హెక్సకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిప దుబ్బుకి తగిలేలా 15 రోజులు వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని అన్నారు. వరిలో అగ్గి తెగులు ఉదృ తికి ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉంటుందని నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయ్యలి అని అన్నారు. వరి పంటలో అధిక నీటి ప్రవాహము తరువాత వరి పంటకు దోమ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నివారణకు 1.5గా ఎసిపేట్ లేదా 0.20 గా. దయమీతోక్సామ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి, పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి ఎం శ్రీధర్ తెలిపారు. ఈక్రాప్ బుకింగ్ చేసుకొని రైతులు త్వరితగతిన చేసుకోవాలని కోడూరు మండలంలో ఖరీఫ్ 2025 ఈక్రాప్ బుకింగ్ పూర్తి అయింది అని,గ్రామ వ్యవసాయ అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు బృందాలుగా విడిపోయి దాదాపుగా 15,000 ఎకరాలు ఈక్రాప్ బుకింగ్ ఆన్లైన్ చేయటమైనది అని ఏవో తెలిపారు. ఇంకా ఎవరైన మిగిలి ఉన్న రైతులు ఈక్రాప్ చేయించుకోకుండా ఉంటే , వెంటనే గ్రామంలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి తమ పంటను ఈక్రాప్ నమోదు చేసుకోవాలని ఏవో రైతులకు సూచించారు.

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి పెళ్ళికానుక



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టి నగర్,46 వ డివిజన్ లోని షేక్ ఫాతిమా కుమార్తె షేక్ నగీనా , హీమిద్ ల వివాహం సాయిరాం థియేటర్ రోడ్డులోని వారి నివాసంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి నూతన వధూవరులకు పెళ్ళికానుక పంపి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనామిత్ర కోఆర్డినేటర్లతో కలిసి కానుకను అందజేశారు. ఈ సందర్భంగా వధూవరులు బంధుమిత్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ చిరంజీవి యువత అధ్యక్షులు షేక్ మధు మస్తాన్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, యలమంచిలి ఫణీంద్ర,జ్యోత్స్న ప్రియ, శివ కుమారి తదితరులు పాల్గొన్నారు..

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓసీ అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ ఓసీ ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో కలిసి కూటమి నేతలు అందించారు..43వ డివిజన్, ఊర్మిళా నగర్ కు చెందిన చల్లా మణికంఠ (17) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తనకి మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో బీజేపీ ఊర్మిళా నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 4 లక్షల 90 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. త్వరితగతిన ఎల్ ఓసీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు మొరబోయిన రాంబాబు, వై విశ్వేశ్వరరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు ..

## రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టండి - జి. కోటేశ్వరరావు.



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో అధ్వానంగా ఉన్న రోడ్ల నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ధ్యాన చంద్రను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 36వ డివిజన్ హనుమాన్ పేటలోని తిరుమలరావు వీధి, 54వ డివిజన్ ఆబోతు వారి వీధి,అధ్వానంగా ఉండటంతో చిన్నపాటి వర్షాలకి రోడ్లు మునిగిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,ప్రమాదాలకు కూడా గురవుతున్నారని,ఈ రోడ్లతో పాటు నగరంలో పలు రోడ్లు గుంతల మయమైనవి వాటి నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టమని,కొన్ని ప్రాంతాల్లో వీధి లైట్ల మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కమిషనర్ గారిని కోరడమైనది. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే తగు చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. కమిషనర్ ను కలిసిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య,నగర పార్టీ కార్యవర్గ సభ్యులు తూనం వీరయ్య,బుద్దే రాజా,పార్టీ నాయకులు మురుగేషన్ రాము,మోకా దుర్గారావు,పగిడికత్తుల రాము, తదితరులు కలిసి విజ్ఞాపన చేయటం జరిగింది.

## రజా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గ్యార్మీ మహోత్సవం



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 24 : (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక భవానిపురంలోని ఏ క్యు రజా కమిటీ ఆధ్వర్యంలో 19వ గ్యార్మీ మహోత్సవ వేడుకలు శు క్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) మాట్లాడుతూ రజా కమిటీ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరములుగా అత్యంత వైభవంగా గ్యార్మీ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో వేలాదిమంది ముస్లిం సోదరులు పాల్గొంటున్నారని చెప్పారు. అలాగే గ్యార్మీ సందర్భంగా వేలాది మందికి లంగర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర ప్రముఖులు చెన్నుపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రజా కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా గ్యార్మీ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఖాదర్ మాట్లాడుతూ గ్యార్మీ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కవ్వాలి, ఊరేగింపు కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

# అర్బన్ బ్యాంక్ ప్రమాణస్వీకారంలో రగడ.

## బాయ్ కాట్ చేసిన జనసేన పార్టీ నాయకులు.

**మచిలీపట్నం అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం లో నాయకుల మధ్య రగడ చోటుచేసుకుంది .కూటమి ప్రభుత్వంలో క్రింది స్థాయి నాయకుల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బగ్గుమన్నాయి. చాప కింద నీరుల కూటమి ప్రభుత్వంలోని పలువురు నాయకులు పై జనసేన నాయకులు అంతర్గతంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది . దీనికి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రమాణ స్వీకారం వేదిక అయింది. మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రమాణ స్వీకారం లో కూటమి నాయకులలో విభేదాలు బయటపడ్డాయి. అర్బన్ బ్యాంక్ చైర్మన్ ,డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమంను జనసేన పార్టీ నాయకులు వంపగడవల చౌదరి బాయ్ కాట్ చేశారు. సేకరించిన వివరాల ప్రకారం ఒకటవ డివిజన్ జనసేన పార్టీ ఇన్చార్జిగా కొనసాగుతున్న వంపగడవల చౌదరి ను కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా నియమించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ కేటాయించగా వైస్ చైర్మన్ పదవి జనసేన పార్టీకి కేటాయిస్తామని నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయమై జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బండి



రామకృష్ణ వైస్ చైర్మన్ పదవి జనసేన పార్టీ నాయకులకు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గురువారం అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా జనసేన పార్టీ నాయకులకు వైస్ చైర్మన్ పదవి ప్రకటించకపోవటం పై ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు బాయ్ కాట్ చేశారు. ఈ సందర్భంగా వంపగడవల చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దామాషా ప్రకారం పదవులు కేటాయింపులో తమకు అన్యాయం జరిగిందని అన్నారు. అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవి ప్రకటించకపోవడంపై జనసేన నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ గా వంపగడవల చౌదరి ను ప్రకటిస్తారని ఎదురుచూస్తున్న సమయంలో వైస్ చైర్మన్ పదవిని ప్రకటించకపోగా తాను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాడిని కావడంతో తన కు వైస్ చైర్మన్ పదవి ఇవ్వలేదని ధ్వజమెత్తారు. దీనిని మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ దృష్టికి తీసుకు వెళ్తానని చౌదరి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న జనసేన పార్టీకి చెందిన నాయకులు ఇది జనసేన పార్టీకి జరిగిన అన్యాయంగా భావిస్తారా ? లేదో ? కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించని జనసేన పార్టీ నాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి. కాగా అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గము ప్రమాణ స్వీకారోత్సవాల్లో చైర్మన్ గా దిలీప్ కుమార్, డైరెక్టర్లగా కోటేశ్వరరావు ,రమాదేవి, అరుణ కుమారి ,పాండురంగారావు, హరికృష్ణ, శ్రీనివాస్, నాగరాజన్ ప్రమాణస్వీకారం చేశారు

## అయ్యప్ప నగర్ లో అధ్వానంగా రోడ్డు, ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**కనిగిరి అక్టోబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు పంచాయతీ పరిధిలో నెల్లూరు రోడ్డులో నందుగల అయ్యప్ప నగర్ లో రోడ్డు అధ్వాన్నంగా నీటితో నిండిపోయి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా చెట్లు పెరిగిపోయి, దోమల బెడదతో గృహాలు నిర్మించుకున్న వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నీరు ప్రవహించేందుకు వీలు లేక గృహ నివాసాల మధ్యనే నీరు నిలబడిపోయి గుంతలు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.పామూరు పంచాయతీ వారు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం

### నిరసన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించిన ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసనకు సంబంధించి ర్యాలీ కార్యక్రమంకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం వైఎస్సార్సీపీ కార్యలయం లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు నిసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు శనివారం ఆవిష్కరించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ప్రవేట్ కాలేజ్లను కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా భారీ నిరసన ర్యాలీ చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు,జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించింది

### ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను




**విజయవాడ, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కర్నూలు బస్సు ప్రమాద ఘటన దురదృష్టకరమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించారనీ తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకి జనసేన పార్టీ తరఫున తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. గాయపడిన కుటుంబాలకు కూడా కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం, గాయపడిన బాధితులకు రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం వెల్లడించిందని పేర్కొన్నారు.

## భారీ వర్షాలతో శానిటేషన్ పై అప్రమత్తం

### ...... నగరపాలక కమిషనర్ బాపిరాజు.



**మచిలీపట్నం అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ జిల్లా కోర్టు సాయిబాబా గుడి వద్ద వర్షపు నీరు ఎక్కువగా నిల్వ ఉండటంతో 45 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో కలసి మచిలీపట్నం నగర కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్, సిహెచ్. వి. వి. ఎస్ బాపిరాజు శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చి త్వరగా నీరు పోయేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందినీ ఆదేశించారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు కాచి చల్లార్చిన మంచినీటిని త్రాగాలని సూచించారు. మచిలీపట్నం నగరంలో శానిటేషన్ సరిగా లేదని తెలిస్తే సహించేది లేదని శానిటేషన్ సిబ్బందిని నగర పలక సంస్థ కమిషనర్ హెచ్చరించారు. ప్రజల నుండి ఏదైనా సమస్య శానిటేషన్ సిబ్బందికి వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. జిల్లా కోర్టు సెంటర్లో సాయిబాబా గుడి వద్ద మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో రెండు కల్వర్టర్లు వేయడం జరుగుతోందని, ఆ కల్వర్టర్ల పనులు వెంటనే మొదలు పెడతామని తెలిపారు. ప్రజలు కూడా సహకరించాలని డ్రైనేజీలలో ప్లాస్టిక్, ఇతర పదార్థాలను వెయ్యకుండా, శానిటేషన్ సిబ్బంది వచ్చినప్పుడు ఆ చెత్తను అందించి సహకరించాలని ప్రజలను కమిషనర్ బాపిరాజు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమష్టి కృషితో 22 సూచికల్లో 100 శాతం ప్రగతి

**- విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు - సబ్జెక్టు నైపుణ్యాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పైనా దృష్టి - వైద్య సేవల్లోనూ అత్యంత నాణ్యతకు ప్రాధాన్యం - ఇబ్రహీంపట్నం బ్లాకులో పర్యటించిన కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు**






**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):**వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేస్తూ సమష్టి కృషితో ఆకాంక్షిత బ్లాకుల్లో సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతోందని.. ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నం బ్లాకులో మొత్తం 40 సూచికలకుగాను 22 సూచికల్లో 100 శాతం లక్ష్యాలను చేరుకున్నట్లు కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు తెలిపారు.నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు ఆకాంక్షిత మండలమైన ఇబ్రహీంపట్నంలో పర్యటించారు. తొలుత కాచవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఈ కేంద్రం ద్వారా అందించే నాణ్యమైన వైద్య సేవలపై అభిప్రాయాలు తీసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, మునగ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లాలో హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి చేర్చేందుకు గ్రామాలవారీగా తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. అనంతరం కేతనకొండలో సాక్షం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం పరిధిలో 425 కుటుంబాలు ఉండగా, కేంద్రంలోని 15 మంది చిన్నారులకు అందుతున్న పూర్వ ప్రాథమిక విద్యా ప్రణాళికను పరిశీలించారు. చిన్నారుల గ్రోత్ పెరామీటర్స్ రికార్డులను పరిశీలించారు. వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉన్నారో లేదో స్వయంగా పరిశీలించారు. గర్భిణీతో మాట్లాడి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారం, కౌన్సెలింగ్, ఇతర మద్దతుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**లక్ష్యాలకు అనుగుణంగా మార్గనిర్దేశనం చేయండి:**

**ప్రభారీ అధికారి అశోక్‌బాబు..** మూలపాడు జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి కెరీర్ పరంగా వారి ఆకాంక్షలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గత పదోతరగతి పరీక్షల్లో 87 శాతం ఉత్తీర్ణత నమోదైందని ఉపాధ్యాయులు వివరించగా ఇకపై 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని అశోక్‌బాబు సూచించారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడుతున్నారో గుర్తించి.. ఆయా సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేందుకు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో సబ్జెక్టు నైపుణ్యాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు కృషిచేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనశాలను పరిశీలించారు. అనంతరం కొండపల్లి బొమ్మల కళాకారులతో మాట్లాడారు. బొమ్మల తయారీ విధానాన్ని పరిశీలించారు. అశోక్‌బాబు ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2023 నుంచి ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) అమలవుతోందని.. ఇందుకు దేశ వ్యాప్తంగా 500 బ్లాక్‌లను కేంద్రం ప్రకటించగా.. ఇందులో ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు/మండలాలు ఉన్నాయన్నారు. ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ.. మెరుగైన ప్రణాళికలను అమలుచేస్తూ ముందుకెళ్లడం జరుగుతోందన్నారు. మొదటి దశ సంపూర్ణతా అభియాన్‌ను విజయవంతంగా ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలులో అమలుచేయడం జరిగిందని.. బ్లాకు కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, ఏబీపీ కోఆర్డినేటర్లు పి.శ్రీనివాస్, జి.మోహన్ సందీప్, ఎంపీడీవో డి.శకుంతల, తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ ను విమర్శించే స్థాయి సైకో జగన్ కు లేదు

### ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు ఆగ్రహం

**మచిలీపట్నం, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నందమూరి తారక రామారావు తనయుడు వరసగా మూడు సార్లు హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టిన మానందమూరి బాలకృష్ణ గురించి పులివెందుల శాసనసభ్యుడు జగన్మోహనరెడ్డి తన తాడేపల్లి ప్యాలెస్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఇష్టానుసారంగా మాట్లాడుతూ బాలకృష్ణ తాగి అసెంబ్లీకి వచ్చాడంటూ అంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడి నీ సైకో బుద్ధి ప్రదర్శించావు జగన్ అంటూ అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం ఉపాధ్యక్షుడు వడ్డేల్లి సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మన్నె సోమేశ్వరరావు లు తీవ్రంగా విమర్శించారు.అత్యున్నమైన శాసనసభ స్పీకర్ స్థానాన్ని సైతం విమర్శిస్తూ స్పీకర్ కు అసలు బుద్ధి ఉంటా అంటూ స్పీకర్ స్థానాన్ని అగౌరపరచిన నువ్వు శాసనసభ్యుడిగా ఉండేందుకు అనర్హుడువి జగన్. గత వై.సి.పీ. పాలనలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో నీవు, నీ పార్టీ శాసనసభ్యులు ప్రతిపక్ష తెలుగుదేశం వారిని ఏవిధంగా బూతులు తిట్టేవారో ఒక్క సారి గుర్తుతెచ్చుకో సైకో జగన్. అంతేకాక శాసనసభలో సభ్యులు కానటువంటి తెలుగువారి అన్న ఎన్.టి. రామారావు గారి



కుమార్తె గురించి ఎటువంటి అసభ్య పదజాలంతో మీ వై.సీ.పి. సభ్యులు దూషించారో మర్చిపోయావా సైకో జగన్. కాగా ఇప్పుడు హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ గురించి తప్పుడు ప్రేలాపనలు పేలుతున్నావు జగన్.మా బాలయ్య బాబు ఎంతటి గొప్ప దైవ భక్తుడో నీకు తెలుసా ? ప్రతిదినం తెల్లవారు ఝామున నిద్ర లేచి, యోగాసనాలు చేసి, ఆ పిదప ఎంతో పవిత్రంగా పూజలు నిర్వహించి గాని బయట అడుగు పెట్టని వ్యక్తి.బాలకృష్ణ. అటువంటి వ్యక్తిని పట్టుకుని త్రాగి అసెంబ్లీకి వచ్చాడు అంటూ పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలడం మానుకో, లేనిచో ఇప్పుడు ఉన్న 11 సీట్లు కూడా మళ్ళీ గెలుచుకునే అవకాశం లేకుండా చేస్తారు ప్రజలు, గుర్తు పెట్టుకో సైకో జగన్మోహనరెడ్డి.గతంలో నీకు లండన్ మందులు కొంతమేరకు పనిచేసేవి, ఇప్పుడు అవికూడా పనిచేయటంలేదు అనుకుంటా! వెంటనే లండన్ మందులు మార్చుకో లేకపోతే ఆ కొద్దిపాటి బుద్ధి జ్ఞానం కూడా నీకు లేకుండా చేస్తారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు జాగ్రత్త సుమా... నీవు ఇదేవిధంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికలలో నీవు, నీ పార్టీనామరూపాలు లేకుండా పోతారనీ వారు హెచ్చరించారు.

## భైరవకోన లో జలపాతం ఉగ్ర రూపం



**కనిగిరి అక్టోబర్ 24 వార్త ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లాలో ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రం, కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం లోని భైరవకోన శ్రీ భైరవేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం జలపాతం ఉగ్రరూపం దాల్చింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలపాతం కళకళలాడుతుంది. శ్రీ భైరవేశ్వర స్వామి ఆలయానికి వరద పోటు ఎక్కువగా ఉండడంతో శుక్ర, శనివారాలు భక్తులకు భైరవకోన సందర్శనం అనుమతి ఇవ్వడం లేదని ఆలయ ఈవో వంశీకృష్ణా రెడ్డి తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జలపాతంతో పాటు ఆలయ పరిసరాల్లో వరద ఉధృతి కొనసాగుతుందన్నారు. భైరవకోన జలపాతం వీక్షించేందుకు భక్తులు, పర్యాటకులకు రెండు రోజులు అనుమతి లేదని తెలిపారు.

## కలెక్టరేట్ ఉద్యోగులు సైకిల్ పైన విధులకు రావాలి

### -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం నివారణలో భాగంగా ఈనెల 25వ తేదీ శనివారం కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులందరూ తప్పనిసరిగా కాలినడకన గాని లేదా సైకిల్ పైన గాని విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోకి ఎటువంటి ద్విచక్ర వాహనాలు కానీ లేదా ఎటువంటి మోటార్ వాహనాలు గాని అనుమతించడం జరగదని జిల్లా కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. కావున ఈ విషయం కలెక్టరేట్లో పనిచేసే అధికారులు ఉద్యోగులు అందరూ గమనించవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## కృష్ణాజిల్లాలో కురిసిన వర్షం.

### సరాసరి వర్షపాతం 46.2 మిల్లీమీటర్ల గా నమోదు.



**మచిలీపట్నం అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లాలో గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు కూడా వర్షం కురుస్తూనే ఉంది. జిల్లాలోని అన్ని మండలాల్లో వర్ష ప్రభావం ఉంది. జిల్లావ్యాప్తంగా ఉన్న 25 మండలాల్లో 1202.4 మిల్లీమీటర్ల గా వర్షపాతం నమోదయింది. సరే సరే వర్షపాతం 46.2 ఎంఎం, అత్యధికం గూడూరు మండలంలో 89.2 ఎంఎం వర్షపాతం కురిసినట్లు అధికారులు నమోదు చేశారు. అత్యల్పం నాగాయలంక 19.6 ఎంఎం గా నమోదయింది.మండలాల వారీగా కురిసిన వర్షపాతం మిల్లీమీటర్లలో వివరాలు. గూడూరు 89.2, చల్లపల్లి 86.4, పమిడిముక్కల 71.6, ఘంటసాల 68.2, పెడన 64.0, మచిలీపట్నం58.6, మొవ్వ56.0, గుడ్లవల్లేరు55.6, ఉయ్యూరు51.2, గుడివాడ50.0, ఉంగటూరు44.4, కంకిపాడు 42.8

## కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి చెందిన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు.



**మచిలీపట్నం అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరు ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది అని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు దిగ్భ్రాంతి చెందారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన ప్రమాదం తన మనసును తీవ్రంగా కలచివేసిందని అన్నారు.ఈ ఘటనలో ఇప్పటికే 10 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం అని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కొనకళ్ళ నారాయణరావు కోరుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తెలిపారు.

# వినాశనం అంచున కాలుష్య బాధిత గ్రామాలు

● డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్యంతో అల్లాడుతున్న జనం ● కొద్ది రోజులుగా ఇబ్రహీంపట్నంలో బూడిద వర్షం ● పని చేయని ఈ ఎస్ పి సిస్టం వింత వ్యాధులతో ప్రజలు భయభ్రాంతులు ● ఎన్ని పోరాటాలు చేసిన వీడని కాలుష్య మహమ్మారి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్ని పోరాటాలు చేసినా డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్య గ్రామాల ప్రజలకు కాలుష్య మహమ్మారి నుండి విముక్తి మాత్రం లభించడం లేదు.కాలం చెల్లిన యంత్రాలు, కనీసం మరమ్మతులు లేని ప్లాంట్ తో బూడిద వర్షం ప్రజల పైకి కమ్మేస్తుంది. ఎప్పటికప్పుడు అంతా మారుస్తాం- ఆరుస్తాం -తీరుస్తాం అని ప్రగల్భాలు పలుకుతున్న ఎన్టీటీపిఎస్ యాజమాన్యం మొండివైఖరి మాత్రం విడటం లేదు. అంతు చిక్కని విచిత్ర వ్యాధులతో కాలుష్య బాధిత గ్రామల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న తమకేం పట్టనట్లు ఇటు విటీపిఎస్ అటు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం సైతం మాకెందుకులే అన్నట్లు చూస్తుండి పోతున్నారు. బలవుతుంది మంత్రం సామాన్య ప్రజలే. గత కొద్దిరోజులుగా డాక్టర్ ఎన్టిటిపిఎస్ విడుదలవుతున్న పొగతో పాటుగా బూడిద కలిసి వర్షంలా కురుస్తుంది. ఎక్కడ చూసినా బూడిద కనిపిస్తుంది. పీల్చే గాలిలో, తాగే నీటిలో, తినే అన్నంలో బూడిద దర్శనమిస్తుంది. దీనికి ప్రధాన కారణం ప్లాంట్ వినియోగంలో బూడిదను కంట్రోల్ చేసి పొగను బయటకు పంపించే ఈ ఎస్ పి (ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్) సిస్టం పనిచేయకపోవడం వల్ల పొగతో పాటు బూడిద కూడా గాలిలో కలుస్తుందని తెలియ వచ్చింది. బాయిలర్ లో ఇంధనాన్ని మండించడం ద్వారా ఉత్పత్తి అయ్యే ఫ్లూ గ్యాస్ నుండి దుమ్ము,ధూళి కణాలను తొలగించి కేవలం పొగను మాత్రమే బయటికి పంపే ఈ ఎస్ పి సిస్టం పని చేయకపోవడంతో ఇలా జరుగుతుంది. ఇంధనాలు వినియోగం లేదు, యంత్రాల



మెయింటెనెన్స్ లేదు, కాలం చెల్లిన ప్లాంట్, కాలం చెల్లిన యంత్రాలు తో కేవలం అధిక ఉత్పత్తి సాధించాలనే లక్ష్యంతో ప్రజల ప్రాణాలను పణంగా పెడుతున్నారు అధికారులు.

**అంతు చిక్కని వింత రోగాలు** బూడిద వర్షం కారణంగా ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాంతాలలో ప్రజలు వివిధ రోగాలతో



అల్లాడుతున్నారు. ముఖ్యంగా గొంతు సమస్యలు, శ్వాస సమస్యలతో హాస్పిటల్ కి క్యూ కడుతున్నారు. దీనికి కారణం బూడిద వర్షం అని తెల్చారు డాక్టర్లు. ఇదే కొనసాగితే భవిష్యత్తులో కాలుష్య బాధిత గ్రామాల ప్రజలు తమ ప్రాణాలను పడంగా పెట్టి జీవించాల్సిందే... అధికారుల, ప్రభుత్వాల తీరు మాత్రం మారకపోవడం తీవ్ర విచారకరం.

# దేశంలో మహిళల భద్రత ఇంకా కలేనా?

(సి.హెచ్.ప్రతాప్)

భారతదేశంలో మహిళల భద్రత అనేది అత్యవసర, అసహ్యమైన సమస్యగా మిగిలి ఉంది. 2022లో జాతీయ నేరాల రికార్డింగ్ బ్యూరో నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా సుమారు 31,516 రేప్ కేసులు నమోదయ్యాయి. అంటే రోజుకు సగటున 86 యువతులపై అత్యంత దారుణమైన దాడులు జరుగుతున్నాయి. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కావుబీ ఇవి మన సమాజం ఎదుర్కొంటున్న తీవ్రమైన నైతిక సంక్షోభానికి ప్రతిబింబం.ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబం దూరంగా ఉన్న అనేక యువతులు, సురక్షితంగా ఉండటానికి హాస్టల్స్‌లో నివాసం తీసుకుంటున్నారు. హాస్టల్స్ మరియు కళాశాలలు "ఇల్లు దూరంగా ఇల్లు" లాంటి వాతావరణాన్ని కలిగిస్తాయి. అయితే, అవి పూర్తిస్థాయి భద్రతను కల్పించలేవు. యువతుల భద్రతను నిర్ధారించడం విద్యాసంస్థల ప్రధాన బాధ్యతగా మారింది.ప్రిన్సిపల్స్ మరియు కళాశాల నిర్వాహకులు స్పష్టమైన నియమాలు అమలు చేయాలి. విద్యార్థులు సాయంత్రం ఆలస్యంగా క్యాంపస్ బయటకు వెళ్ళకుండా నిబంధనలు రూపొందించాలి. అవసరమైతే బయటకు వెళ్ళే వారు కారణం, ప్రదేశం, తిరిగి వచ్చే సమయం వంటి వివరాలను నమోదు చేయాలి. భద్రతా సిబ్బంది ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు కాల్ చేసి, వారి కుమార్తెలు బయటకు వెళ్తున్నారని తెలియజేయడం ద్వారా తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించాలి. ఈ అఘాయిత్యాల నేరస్థులు వేగవంతమైన కోర్టుల (ఫాస్ట్ ట్రాక్ కోర్టులు) ద్వారా విచారించబడుతూ, కఠినమైన శిక్షలు విధించబడతాయి, తద్వారా భవిష్యత్తులో ఇలాంటి నేరాలపై భయం కలిగిస్తుంది.యువతుల స్వీయభద్రత కూడా అంతే ముఖ్యం. వారు రాత్రిపూట ఒంటరిగా బయటకు వెళ్లకూడదు, గుర్తు తెలియని వ్యక్తులతో మమేకం కాకూడదు, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ లేదా భద్రతా సిబ్బందిని వెంటనే సంప్రదించగలుగాలి. ఆధునిక సైబర్ ప్రపంచంలో సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వల్ల కూడా ప్రమాదాలు ఏర్పడవచ్చు. అందువల్ల, సైబర్ భద్రత, వ్యక్తిగత రక్షణ, అత్యవసర సహాయక నంబర్లపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం.పోలీసు శాఖ మరియు న్యాయ వ్యవస్థ మరింత వేగంగా, సమర్థంగా వ్యవహరించాలి. మహిళలపై జరిగే దాడుల కేసుల్లో ఆలస్యాలు, నిర్లక్ష్యం ఉండకూడదు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ వేగవంతం చేయడం, నేరస్థులను తక్షణం శిక్షించడం ద్వారా సమాజంలో భయాన్ని నెలకొల్పాలి. నేరం చేసిన వారికి తప్పించుకునే అవకాశం లేకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేయడం సమాజంలో న్యాయంపై విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుంది.మహిళల భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదుబీ ప్రతి పౌరుడి, ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ బాధ్యత. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు ఆత్మవిశ్వాసం, జాగ్రత్తలు నేర్పించాలి. విద్యాసంస్థలు తమ ప్రాంగణంలో భద్రతా వాతావరణాన్ని సృష్టించాలి. సహచరులు, స్నేహితులు, పౌరులు ఎవరైనా అసహజ పరిస్థితిని గమనిస్తే, నిర్లక్ష్యం కాకుండా దానిని నివేదించాలి.మహిళలు భద్రతగా ఉన్నప్పుడు మాత్రమే దేశం నిజమైన అభివృద్ధి వైపు నడుస్తుంది. ఒక సమాజం యొక్క ప్రగతి, ఆ సమాజంలో మహిళలు ఎంత సురక్షితంగా ఉన్నారన్నదానిపై ఆధారపడి ఉంటుంది. భద్రత, అవగాహన, మరియు చట్టపరమైన కఠినత %-% ఈ మూడు కలయికతోనే మన దేశం మహిళల కోసం నిజమైన సురక్షిత వాతావరణాన్ని సృష్టించగలదు.ప్రతి అఘాయిత్యం మనం మానవత్వంగా విఫలమయ్యామని గుర్తుచేస్తుంది. కానీ, చట్టం, సమాజం, విద్య, కుటుంబం కలసి చర్యలు తీసుకుంటే, భవిష్యత్తు సురక్షితంగా ఉండగలదు. ప్రతి యువతి భయంలేకుండా చదవగలిగే, బయటికి వెళ్ళగలిగే, తన కలలను నెరవేర్చగలిగే దేశం నిర్మించడం మనందరి సమిష్టి బాధ్యత.

# కళ్లకు గంతులు కట్టిన ఎక్సైజ్ అధికారులు

బెల్టు షాపులు నిర్వహిస్తున్నా చర్య శూన్యం

ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వైనం





**కాకినాడ, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వారంతా మద్య నిషేధం అబ్కారీ శాఖలో వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న పర్యావేక్షణ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నడచుకోవడమే కాదు వాటిని దాటి ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవాల్సింది పోయి కాసుల కక్కుర్తితో కళ్లు మూసుకుంటున్నారు. వివరాల ప్రకారం కాకినాడ నగరంలో గత కొంతకాలంగా పలు మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకు సమయపాలన పాటించకుండా విక్రయాలు సాగిస్తున్నాయి. వీటికితోడు తమ దుకాణాల్లో మద్యం లూజ్ అమ్మకాలు సాగిస్తూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నాయి. అయితే వీటి విషయమై గత కొంతకాలంగా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నా అవేమీ తమకు పట్టనట్టుగానే ఎక్సైజ్ అధికారులు ప్రవర్తించడం కొసమెరుపు.ఈ విషయమై సమాచార హక్కు చట్టం (ఆర్.టిఐ) ద్వారా సమాచారం కోరగా ఏఒక్క దుకాణానికి లూజు విక్రయాలు సాగించడానికి అనుమతుల్లేవని, అంతేకాకుండా బెల్టుషాపులు నిర్వహణకు (బ్రాందీ షాపులలో కూర్చుని మద్యం సేవించుటకు) అనుమతులు ఇవ్వలేదని జిల్లా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణాధికారి కృష్ణకుమారి లేఖద్వారా బదులు ఇవ్వడం కొసమెరుపు.అయితే దీనికి విరుద్ధంగా కాకినాడ నగరంలో కొందరు ఎక్సైజ్ సిబ్బంది సిండికేట్ చేతిలో కళ్లెంగా మారారని పలువురు విమర్శిస్తున్నారు. కాకినాడ సినిమా రోడ్డులో శ్రీటౌన్ ఎదురుగా ఉన్న లక్ష్మి వైన్స్,గాంధీనగర్ సుబ్బయ్య హెూటల్ ఎదుట ఉన్న దుకాణంతోపాటు కచేరిపేటలోని యూటీఎఫ్ పక్కన గల మద్యం దుకాణాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు.కానీ సౌత్ ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఈ వ్యాపారాలు కనిపించకపోవడం విశేషం.నిబంధనలు అతిక్రమిస్తున్న మద్యం దుకాణాలపై చర్యలు ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసినా ఆ జీవో ఆధారంగా చర్యలు తీసుకోకుండా జీవోను బూచిగా చూపించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వారి జేబులు నింపుకుంటున్నారని వినికిడి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అవినీతి పరులైన వీటిని ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పెట్రోల్, బంక్ రేషన్ షాపులు తనిఖీ చేసిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి





**విస్సన్నపేట అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో నూజివీడు రోడ్డులో పెట్రోల్ బంక్ రేషన్ షాపులను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీఎన్జీవో జిల్లా కార్యదర్శిగా మూర్తిబాబు.



**కాకినాడ :అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ ఎన్జీవో హెూమ్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో కాకినాడ జిల్లా ఏపీఎన్జీవో అధ్యక్షుడు మరియు జేఏసీ ఛైర్మెన్ గుద్దటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖ లో 21 యూనిట్లు ఉండేవని, కానీ జిల్లాల బైఫర్ కేషన్ సందర్భంగా జిల్లాలు కూడా తూర్పుగోదావరి మరియు డా. అంబేద్కర్ కోనసీమ జిల్లాలుగా విడిపోయి వారికి కూడా ఎడ్ హక్ కమిటీలు ఏర్పాటు చేసి ఉన్నందున మనకు కాకినాడ జిల్లాకు 9 యూనిట్లకు 2025 సం.లో ఎన్నికలు జరగవలసి ఉన్నందున త్వరగా సభ్యత్వాలు పూర్తి చేసి, ఆ మొత్తాన్ని జిల్లా కోశాధికారి వారికి అప్పగించాలని కోరియున్నారు. అలాగే జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న పేపకాయల వెంకటకృష్ణ పదోన్నతిపై భీమవరం వెళ్ళినందున సదరు జిల్లా కార్యదర్శి పోస్టు ఖాళీగా ఉన్నందున సదరు పోస్టు కో ఆప్షన్ ద్వారా భర్తీ చేయుటకు గాను రాష్ట్ర కార్య వర్గము నుండి పరిశీలకులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి ఎ. రంజిత్ నాయుడు పరిశీలనలో ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేయు చున్న పాలపర్తి మూర్తి బాబుని జిల్లా కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేసినారు. అలాగే పదోన్నతి పై భీమవరం వెళ్లిన పేపకాయల వెంకటకృష్ణను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.అలాగే కరప యూనిట్ అధ్యక్షుడు కెవిఆర్. చౌదరి వారి కార్య వర్గం గజమాలతో సత్కరించారు అదేవిధంగా మిగిలిన యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు కూడా పేపకాయల వెంకటకృష్ణను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆ. రంజిత్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ప్రస్తుత కార్యదర్శి పాలపర్తి మూర్తి బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ మట్టపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సరేళ్ల చంద్రరావు,పి. పాండు రంగా రావు, జిల్లా ఉపాధ్యక్షులు (మహిళ)ఎస్వీ. భారతి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యెరుబండి రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శులు ప్రసాద్,బి. శ్రీనివాస్, చార్లెస్ పాల్, వి. శశి కుమార్, కాకినాడ టౌన్ కార్యదర్శి డి. రామ్మూర్తి మరియు 9 యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు భైరవకోన కు రావద్దు

సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్



**కనిగిరి అక్టోబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాటర్ ఫాల్స్( జలపాతం) ఉధృతంగా ప్రవహిస్తుందని దీంతో భైరవకోనకు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని కావున భైరవకోన వచ్చే భక్తులు పర్యాటకులు భారీ వర్షాలు తగ్గేవరకు భైరవకోనకు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ సూచించారు బంగాళాఖాతంలోని అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి పామూరు సర్కిల్ పరిధిలోని వెలిగండ్ల సిఎస్పురం పామూరు మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున సర్కిల్లో పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అదేవిధంగా వాగులు వంకలు పొంగి ప్రవించే ప్రమాదం ఉందని కావున ప్రజలు చిన్నపిల్లలు విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని సీఐ కోరారు అదేవిధంగా వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉందని సిఐ ఎం భీమా నాయక్ అన్నారు కావున ప్రజలు భారీ వర్షాలు తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాలన్నారు .

# నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : యార్లగడ్డ

గన్నవరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్ లో ఉచిత శిక్షణా తరగతులు

**గన్నవరం, అఅక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా గన్నవరం లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ వివియస్. కృష్ణమోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ కళాశాల లోని స్కిల్ హబ్ లో ఆఫీస్ అసిస్టెంట్ కోర్సు పై ఉచిత శిక్షణ ఇస్తామని, వచ్చె నెల లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి అని, నూతన సాంకేతికతను ఉపయోగించి, నిపుణుల ద్వారా శిక్షణ ఇచ్చి స్థానికంగా ఉన్న పరిశ్రమలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన యువతీయువకులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. ఈ కోర్సుకు పదో తరగతి,ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతి యువకులు అర్హులనీ, ఆసక్తి గల అభ్యర్థులు, పూర్తి వివరాలకు 9494005725 నెంబర్లో సంప్రదించి తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# తొలగించని వలకట్లు.. నీట మునిగిన వరి నాట్లు



**కోడూరు, అక్టోబర్ 24 (వార్త ప్రభ)** :గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. కోడూరు మండల పరిధిలోని మందపాకల చింతకోళ్ల రహదారి వెంబడి ఉన్న మురుగు కాలువలోని వలకట్లు,రత్న కొడు లోని వలకట్లు, తోలగించకపోవడంతో వరినాట్లు నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని డ్రైనేజీ అధికారులకు తెలియపరచినప్పటికీ అధికారులు వలకట్లు తొలగింపు చర్యలు చేపట్టడం లేదని వాపోతున్నారు.డ్రైనేజీ అధికారులకు వలకట్ల నిర్వాహకులకు లావాదేవీలు ఉండుట కారణంగానే వలకట్లవైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వలకట్లను తొలగించే విధంగా తగు చర్యలు చేపట్టాలని రైతుల కోరుచున్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భీముని అనంతలక్ష్మి ప్రమాణ స్వీకారం

పాల్గొన్న కాగిత,బూరగడ్డ



**పెడన, అక్టోబర్ 24 :(వార్తా ప్రభ ప్రతినిధి):** పెడన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భీముని అనంత లక్ష్మి శుక్రవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆమెతోపాటు ఎవ ఆమెతోపాటు మరో 14 మంది డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టారు. అలాగే ఉపాధ్యక్షునిగా పామర్తి వెంకటేశ్వరరావు ( గురివిందగుంట ) స్వీకరించారు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. గతం కంటే మిన్నగా పనిచేసి మన్ననలు పొందాలని కోరారు. ఇద్దరిని కొరియర్ శ్రీను సత్కరించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకుడు విక్రుతి శ్రీనివాసరావు( కొరియర్ శ్రీను )జడ్పీటీసీ అర్జా నగేష్ డీసీ చైర్మన్ లు పోతన స్వామినాయుడు బొర్రా కాశీ మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యుమ్( హన్ను ) మాజీ జడ్పీటీసీ అంబటి కాంతారావుమార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు నల్లమోతు రఘురామ్ బీజేపీ నాయకులు పుప్పాల రామాంజనేయులు గంగరాజు పి ఎ సి ఎస్ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు పుట్టి శ్రీనివాసరావు తలుపుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల చవితికి మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తి.



**మోపిదేవి: అవనిగడ్డ: అక్టోబర్ 24(వార్తాప్రభ ప్రతినిధి)** నాగుల చవితి పండుగను పురస్కరించుకుని కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం విద్యుత్ దీపకాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.శనివారం నాగుల చవితి పండుగ సందర్భంగా ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో విశేష అలంకరణ చేశారు.శనివారం తెల్లవారుజామున రెండున్నర గంటలకు స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు తొలుత వల్మీక పూజా కార్యక్రమం అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారికి శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు.అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేందుకుఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.యాభైవేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారనే అంచనాతో ఆలయ అధికారులు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మేఘన ఎంపిక



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మూలపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని యు.మేఘన ఎంపికైంది. విజయవాడ పటమట కేబీసీ బాలుర స్కూల్ లో ఈ నెల 22న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ - 17 బాలబాలికల హ్యాండ్ బాల్ పోటీలు జరిగాయి. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచిన మేఘన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ రాక్ ఫెల్లర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు ఎం.డి.వహీదా బేగం, సీహెచ్.శ్రీనివాసరావు, సిబ్బంది అభినందించారు

# ఎంత కష్టమైనా టెండర్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదు

*36 వ రోజుకు చేరిన లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ రిలే నిరాహారదీక్షలు*



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎంత కష్టమైనా టెండర్ రద్దయ్యే వరకు పోరాటం ఆపేది లేదంటూ తమ నిరసన దీక్షను కొనసాగిస్తున్నారు లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ సభ్యులు. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద కాంట్రాక్టు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా స్థానిక గ్రామాల చిన్నాచితక లారీ ఓనర్లు డ్రైవర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 36వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక లారీ యజమానులకు న్యాయం చేస్తామంటూ కల్లబోల్లి కబుర్లు చెబుతున్నారు గాని, శాశ్వత పరిష్కారం మాత్రం చూపటం లేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు లారీ యజమానులు. టెండర్ రద్దు చేసేవరకు పోరాటం ఆపేది లేదని తేల్చి చెప్పారు.

# డిసెంబర్ నాటికి సముద్రపు కోత నిరోధక గోడ పనులు పూర్తి: కలెక్టర్ చదలవాడ నాగరాణి

● నిర్మల సీతారామన్ దత్తత గ్రామంలో రూ.13.5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో రక్షణ కట్ట నిర్మాణం





**నరసాపురం (పి.ఎం.లంక), అక్టోబరు 24 (వార్తాప్రభ) :** తీవ్ర వర్షం, ఈదురు గాలులు కొనసాగుతున్నా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పెద్దమానవానిలంక గ్రామానికి వెళ్లి సముద్రపు కోత నిరోధక కట్ట పనులను పరిశీలించారు. ఈ ప్రాంతం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామం కావడంతో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో కూడా అక్కడకు వెళ్లడం ద్వారా కలెక్టర్ ప్రజల పట్ల తన అంకితభావాన్ని ప్రదర్శించారు. నిరంతర వర్షం కురుస్తున్న నేపథ్యంలో, కలెక్టర్ బురద నేలమీద నడుస్తూ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. రూ.13.5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో ఒక కిలోమీటర్ పరిధిలో చేపట్టిన సముద్రపు కోత నిరోధక కట్టను డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని ఆమె అధికారులకు ఆదేశించారు. "పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి," చదలవాడ అన్నారు. పనుల నాణ్యత, దృఢతపై ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అననుకూల వాతావరణ పరిస్థితులను లెక్కచేయకుండా తీరప్రాంత ప్రజల భద్రత కోసం తానే స్వయంగా వెళ్ళటం ద్వారా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజలలో విశ్వాసాన్ని కలిగించారు. ఈ చర్య జిల్లాలో ప్రజల భద్రత పట్ల కలెక్టర్ కు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.

**పనుల పురోగతిపై సమీక్ష..** మొత్తం ఒక కిలోమీటర్ కాగా ఇప్పటి వరకు సుమారు 400 మీటర్ల పరిధిలో పనులు కొనసాగుతున్నాయి. వీటిలో 60 మీటర్లలో జియో ట్యూబ్ ఏర్పాటు, 200 మీటర్లలో జియో వాల్ నిర్మాణం పూర్తయిందని అధికారులు వివరించారు. ఈ వేగం అలాగే కొనసాగించాలని, నిర్ణయించిన గడువులోనే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. "ఈ కట్ట నిర్మాణం తీరప్రాంత ప్రజలకు భద్రత కల్పించే రక్షణ గోడలా మారాలి," అని అన్నారు.

**ప్రజల భద్రతపై సూచనలు..** కలెక్టర్ సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించి, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఎగిసి పడుతున్న సముద్రపు అలలు, ఇతర పరిస్థితులను గమనించారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఇప్పటికే సముద్రంలో ఉన్న వారు వెంటనే ఒడ్డుకు చేరుకోవాలని సూచించారు. "మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వర్షాలు కొనసాగుతున్నందున జాగ్రత్తలు తప్పనిసరి," అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, ఇరిగేషన్ శాఖ ఈఈ సత్యనారాయణ, అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, ఇంచార్జ్ తహసిల్దార్ ఎన్.ఎస్.ఎస్.వి. ప్రసాద్, గుత్తేదారులు, అధికారులు పాల్గొన్నారు.

# 'గుడివాడ బాలోత్సవం' కార్యక్రమం వాయిదా..!



**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఈనెల 25, 26 తేదీలలో జరగవల్సిన గుడివాడ బాలోత్సవం వాతావరణ అననుకూలత వలన వాయిదా వేయడమైనదని అధ్యక్షులు సనక సుబ్బారావు తెలియజేసారు. స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సనక సుబ్బారావు మాట్లాడుతూ.. గుడివాడ బాలోత్సవం అక్టోబర్ 25, 26 తేదీల్లో గుడివాడ విశ్వ భారతి స్కూల్లో నిర్వహించాలని గుడివాడ బాలోత్సవం కమిటీ నిర్ణయించిందన్నారు. అయితే వాతావరణం లో మార్పులు వర్షాల ప్రభావంతో ప్రధాన కారణంగా అనివార్యంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గుడివాడ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ విద్యా సంస్థలన్నీ గమనించాలని కోరుతూ బాలోత్సవం సంబంధించిన తేదీని మరల కమిటీ సభ్యులతో చర్చించి తెలియపరుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బాలోత్సవం సభ్యులు సమరం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**త్రివేణి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.. :** మద్యం సేవించి స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న త్రివేణి విద్యా సంస్థపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ బస్సు డ్రైవర్లు ఎలాంటి స్థితిలో ఉన్నారు.. వాళ్ళు మద్యం సేవించార లేదా అని ఏమాత్రం పరిశీలన చేయకుండా విద్యార్థులను ఆ డ్రైవర్‌కి అప్పజెప్పి దింపమనడటం వలన బస్సు బోల్తా పడినంత పని అయ్యిందన్నారు. ఆ సమయంలో చిన్నారులకు ఏమైనా జరగరానిది జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. విద్యార్థుల ఫీజుల మీద పెట్టిన దృష్టి విద్యార్థుల భవిష్యత్తు మీద పెట్టడంలేదని ఆరోపించారు. మరోసారి ఇలాంటి సంఘటన జరక్కుండా చూడాలని కోరారు.

# కూటమి ప్రభుత్వ నిర్ణయం పై పార్టీలు.. ప్రజాసంఘాలతో ఉద్యమిస్తాం : వైఎస్సార్ సీపీ

-'వైయస్సార్ సిపి ప్రజా ఉద్యమం' పోస్టర్‌ను ఆవిష్కరించిన పార్టీ నాయకులు.. 28వ తారీఖున నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీ..



**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** మాజీ సీఎం వైఎస్ జగన్ కృషితో సాకారమైన కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ టీడీపీ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా పోరాడతామని పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలసి ఉద్యమిస్తామని వైసిపి నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఆఫీస్ నందు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో భావి తరాలు ఎంత నష్టపోతాయో ప్రజలకు వివరిస్తున్నాం. ఇందులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. ఈనెల 28న వైయస్సార్ సిపి ఆధ్వర్యంలో మధ్యాహ్నం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్డిఓ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, పాలేటి చంటి, చుండూరి శేఖర్, కోంకితల ఆంజనేయ ప్రసాద్, దుడ్డు చిన్న, షేక్ సయ్యద్, ఎస్ కే అలీ సాహెబ్, తులిమిల్లి ఎషయ్య, రేమల్లె నీలాకాంత్, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి, గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ వీరభద్రరావు మరణం బాధాకరం : ఎమ్మెల్యే వెంకట్రావ్



**గన్నవరం,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** కొన్ని వేల మంది భావి భారత పౌరులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ వీరభద్ర రావు కృషి మరువలేనిదని, ఆయన మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయవాడ లయోలా కళాశాల రిటైర్డ్ గణిత ప్రొఫెసర్ డాక్టర్ యార్లగడ్డ వీరభద్రరావు (92) వృద్ధాప్యం తో శుక్రవారం ఉదయం మృతి చెందారు. తనకు పెదనాన్న వరుసైన వీరభద్రరావు మరణ వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు కుటుంబంతో సహా బెంజ్ సర్కిల్ సమీపంలోని వీరభద్రరావు నివాసానికి వెళ్లి మాస్టారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావుతో తనకు గల అనుబంధాన్ని ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేసుకున్నారు. గణితాన్ని ఎంతో నేర్పుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆయన బోధన సాగేదన్నారు. ఆయన వద్ద చదువుకున్న ఎందరో విద్యార్థులు నేడు, దేశ విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. వీరభద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరభద్రరావు చివరికోరిక మేరకు ఆయన భౌతికయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం పిన్నమనేని వైద్య కళాశాలకు అందజేశారు. ఇది ఇలా ఉండగా వీరభద్ర సోదరుడు రాజగోపాల్ రావు 1985లో టిడిపి అభ్యర్థిగా వంగవీటి రంగా పై పోటీ చేసి రెండు వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. రాజగోపాల్ రావు సతీమణి డాక్టర్ సీతారత్నం విజయవాడలో ప్రముఖ గైనకాలజిస్ట్ గా పేరొందారు. పమిడిముక్కల మండలం, పెనుమత్సలో జన్మించిన వీరభద్రరావు, ఆయన సోదరుడు ఇద్దరూ బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి లైయోలా కళాశాలలో అధ్యాపకులు గా పనిచేసి విద్యార్థులకు తమ సేవలను అందించారు.

# ఎయిర్‌పోర్ట్ మాదిరి అభివృద్ధి చెందనున్న గుడివాడ రైల్వే స్టేషన్..

● వికసిత దేశానికి పునాది అమృత సంవాదం.. రైల్వే మరియు దేశం యొక్క బంగారు ప్రయాణానికి సాక్షులమవుదాం..




**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** అమృత భారత్ పథకంలో భాగంగా గుడివాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు శుక్రవారం గుడివాడ రైల్వే స్టేషన్ నందు అమృత సంవాదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ డెవలప్మెంట్ బోర్డ్ మెంబెర్స్ సూచనలు మరియు ప్రయాణికులు ప్రజల యొక్క సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్ యర్రపోతు అర్జున్ మాట్లాడుతూ ప్రయాణికుల ఇబ్బందులను అలాగే పలు సూచనలను అధికారుల దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా స్టేషన్‌లో కొన్ని చోట్ల లైట్లు వెలగటం లేదని, బేతవోలు నిమ్మతోట, భూషణగుళ్ళ వైపు దారితో పాటు రైల్వే కౌంటర్ అలాగే రైల్ స్టేషన్ బయటవైపు డిజిటల్ టైమింగ్ బోర్డు మరియు ముఖ ద్వారం వద్ద కంప్లైట్ బాక్స్ ఏర్పాటు టికెట్ కౌంటర్‌లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదనీ ఉన్నాతాధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ సిసిఐ మధు, స్టేషన్ మాస్టర్ రమేష్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైల్వే అధికారులు ఏ సి డి ఐ ప్రసాద్ మరియు అబ్దుల్ నాజర్ లు మరియు ఇతర గుడివాడ రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలి డాక్టర్ చప్పిడి



**కాకినాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలని మీకు నచ్చిన రంగంలో నిష్ణాతులుగా తయారవ్వటానికి వీలుగా చదువును ఎంచుకొని,తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలనుకుడా కాపాడుకోవాలని హెల్త్ అవేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు సుమారు 50 జతలు పాత, కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగింది. హెల్త్ అవేర్ సంస్థ సభ్యులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చప్పిడి మాట్లాడుతూ లోకేష్ రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రంలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యారంగంలో అనేక సమూల మార్పులు తీసుకురావడం జరిగిందని అలాగే తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 15000 రూపాయలు ఇవ్వడం జరిగిందని ఇంతకు ముందు జగన్ ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసి అందులోనూ కేవలం 45% మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని ప్రజలు గుర్తించాలని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో అనేక పెట్టుబడులను తీసుకువచ్చి భారతదేశంలోనే ఒక బ్రాండ్ అంబాసిడర్ గా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఆస్ట్రేలియా మరికొన్ని దేశాల్లో లోకేష్ పర్యటిస్తూ మనకి ఎక్కువ ఉద్యోగ అవకాశాలు వచ్చేలా కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో కిరణ్ హాస్టల్ వార్డెన్ శ్రీ మురళీకృష్ణ, కోశాధికారి పద్మావతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ




**మైలవరం,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లైమేట్ చేంజ్ యాక్షన్ ను పురస్కరించుకొని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రకృతి–ది ఎన్విరాన్‌మెంటల్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ పర్యావరణం లో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయని క, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయని అన్నారు. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోందని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ గురించి అవగహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రకృతి క్లబ్ విద్యార్థి కోఆర్డినేటర్లు, వాలంటీర్లు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించి "మన భవిష్యత్తును కాపాడుకుందాం "క్లైమేట్ మార్పు %–% మన చర్యలతోనే నియంత్రణ" వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ రెడ్డి, అకడెమిక్స్ డీన్ డా. ఎం. శ్రీనివాస్ రావు, ఎన్ఎస్ఎస్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. బి. శివ హరి ప్రసాద్,ప్రకృతి క్లబ్ కోఆర్డినేటర్లు డా. భాగ్య లక్ష్మి మరియు డా. షహీదా నిలోఫర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడివాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** భారీ వర్షాల నేపథ్యంలో గుడివాడ పురపాలక సంఘం పరిధిలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శానిటేషన్, వర్షపు నీరు నిల్వ, వీధి దీపాల సమస్యలు, పురపాలక సంఘానికి సంబంధించిన ఇతర సమస్యలు ఏమైన ఉంటే పురపాలక సంఘం హెల్ప్ లైన్ నెం. 8712624774కు ఫోన్ ద్వారా గానీ, వాట్సాప్ ద్వారా (ఫోటోస్, లోకేషన్) తో సమాచారం పురపాలక సంఘం సిబ్బందికి తెలపాలని కమిషనర్ మనోహర్ పేర్కొన్నారు.

# ఇందిరానగర్ లో మెడివ్యాలీ, సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**హనుమాన్ జంక్షన్, అక్టోబరు 24 (వార్తాప్రభ) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 సంవత్సరాల వేడుకలలో భాగంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్ ఇందిరానగర్ లోని సత్య సాయి బాబా మందిరంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ మెడివ్యాలీ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ , సత్యసాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా మెడివ్యాలీ ఎం డి,పంచకర్ల చక్రవర్తి జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటలవరకు జరిగిన ఈ మేఘా వైద్య శిబిరం లో ఇ.ఎన్.టి, డాక్టర్ పంచకర్ల సుధా, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం. వినీల, ఆర్థోపెడిక్ డాక్టర్ జ్యోతి అభిషేక్ , డెంటల్ డాక్టర్ స్పందన, డైటిషియన్ పి. హర్ష , పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పంచకర్ల వీర జ్యోతి నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు జరిగిన ఈ శిబిరం లో 69 మంది పరీక్షలు చేయించుకున్నారు. వీరందరికీ మందులు ఉచితంగా అందించారు. ఈ సి జీ, సుగర్, బీ పీ, ఇతర పరీక్షలు ఉచితంగా చేశారు.. ఈ కార్యక్రమంలో. శ్రీ సత్య సాయి సేవా సమితి అధ్యక్షుడు బెక్కం వేంకటేశ్వరరావు,నాగిరెడ్డి వెంకట కృష్ణ,నండూరి వేణు గోపాల్,మామిడి రాము ( సాయి రాం. ), పువ్వాడ ఫణి కుమార్, చలమలశెట్టి శ్రీనివాసరావు, చలమలశెట్టి లక్ష్మి, బెక్కం శ్రీలక్ష్మి, తోట సుజాత, చలసాని రాధా రాణి, కొండ నాగేశ్వరమ్మ. మెరుగు శ్రీలక్ష్మి, తుమ్మల రాజి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే మాట ఒకే బాట అంటున్న వైసిపి



**విస్సన్నపేట,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికల సంగ్రామన్ని దృష్టిలో పెట్టుకొని ఒకే మాట ఒకే బాట అనే లక్ష్యంగా చేయి చేయి కలుపుతూ ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. గ్రామ గ్రామాన మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా అడుగులు వేస్తూనే మరోవైపు చాప కింద నీరులా కార్తీక వన సమారాధన కార్యక్రమాలచర్చతో పాటు మరోవైపు వార్డు,ఎంపీటీసీ, సర్పంచ్,జడ్పిటిసి అభ్యర్థుల గెలుపు గుర్రాల అభిప్రాయ సేకరణ కూడా జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# "వీ.కే.ఆర్ ఫెస్ట్ 2025" కి అనూహ్య స్పందన..



**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.యన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న "వీ.కే,ఆర్ ఫెస్ట్ 2025" లో భాగంగా శుక్రవారం 'బ్రేక్ ది క్వైరీ', 'క్రాక్ ది కోడ్', 'కిక్ ఆఫ్', 'అడిద మేమ్' మరియు 'ఎలిమెంట్ హంట్' పోటీలను నిర్వహించారు. పోటీల అనంతరం విద్యార్థులు ఫ్యాషన్ షో మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఫెస్ట్ ముగింపులో కంప్యూటర్స్ విభాగాధిపతి గంజి వెంకట రత్నం నిర్వహించిన "కౌన్ బనేగా స్మార్ట్ ఫోన్ పతి" ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఫెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు నగదు పురస్కారాలు, జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలను అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ మరియు ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు గారు అందజేశారు. ఫెస్ట్ నిర్వహణలో సహకరించిన కళాశాల యాజమాన్యానికి "వీ.కే.ఆర్ ఫెస్ట్ 2025" కన్వీనర్ జి.హనుమ నరేంద్ర మరియు సమన్వయకర్త కొల్లిపర దుర్గాప్రసాద్ లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫెస్ట్ లో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎమ్.బి.ఏ అధ్యాపకులు సుష్మిత మరియు శ్రావణి లు వందన సమర్పణ చేసి ఫెస్ట్ ని ముగించారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా యక్కలి మణిదీప్

-హర్షం వ్యక్తం చేసిన ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు..



**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కృష్ణాజిల్లా అధ్యక్షులుగా యక్కలి మణి దీప్ ని ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మణి దీప్ గతంలో ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ కృష్ణాజిల్లా అధ్యక్షులుగా, టి.డి.పి వాణిజ్య విభాగం రాష్ట్ర కమిటి సభ్యులుగా పదవులను నిర్వహించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మణి దీప్ మీడియాతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందు లకు వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ క్రమంలో అందరి సహకారంతో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కృష్ణాజిల్లా అధ్యక్షుడలుగా మణి దీప్ ఎన్నిక పట్ల జిల్లాలోని ఆర్యవైశ్యులు ప్రశంసించి అభినందనలు తెలియజేసారు.

# రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీరంకి వీరాస్వామిన్



**నందిగామ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** హైదరాబాద్ జహీరాబాద్ ప్రెస్ ఆకాడిమీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గతంలో పని చేస్తూ, మరియు నూతనంగా గత కొద్ది రోజుల క్రితం ఎన్టీఆర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వీరంకి వీరాస్వామిన్ ని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా– జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వై నాగేశ్వరరావు యాదవ్, వై నూకానమ్మ యాదవ్ ల చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరంకి వీరాస్వామిన్ ను పలువురు అభినందనలు తెలిపారు.



సిపిఐ పార్టీ రాష్ట్ర నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటిసారిగా విజయనగరం జిల్లాకు విచ్చేసిన జి ఈశ్వరయ్య ను సత్కరిస్తున్న సిపిఐ నాయకులు ఉల్లాకుల నీలకంఠేశ్వర రావు.

–విజయనగరం,అక్టోబరు 24 (వార్తాప్రభ) :

# చిన్నారి కన్నీరు వెనుక గర్జించే చట్టం పోక్సో




- నిందితుల మనసుల్లో భయం, బాధితుల హృదయాల్లో ధైర్యం నింపిన పోక్సో చట్టం
- చట్టం పై కోర్టుల వేగవంతమైన తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం
- చట్టంపై అవగాహన కల్పించడం కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, గుడివాడ ఛైర్మన్ శ్రీ యస్. సుబ్రహ్మణ్యం..

**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** ఓ చిన్నారి కన్నీటి చుక్క ఒక చట్టంగా రూపం దాల్చింది. ఫోక్సో, అంటే పిల్లలపై లైంగిక హింసను నివారించే చట్టం, ఈ చట్టం ఇప్పుడు కఠినంగా అమలులో ఉంది. ఒకప్పుడు బాలలపై లైంగిక దాడులు చేసిన నిందితులు భయం లేకుండా తిరిగేవారు కానీ ఇప్పుడు మాత్రం చట్టం ముందు వణికిపోతున్నారు. ప్రతి చిన్నారి కన్నీరు ఇప్పుడు నిశ్శబ్దంగా దాచబడటం కాదు, అది సమాజాన్ని కదిలించే గర్జనగా మారింది. పోలీసులు వేగవంతంగా కేసులను నమోదు చేస్తున్నారు. కోర్టులు ఆలస్యం చేయడం లేదు, సాక్ష్యాలను బలపరచే మార్గాలు అమలు అవుతున్నాయి. నేరస్తులపై కఠిన శిక్షలు, జీవిత ఖైదు, మరణదండన వంటి విధానాలు నేరస్థుల మనసులో భయం రేపుతున్నాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలలు, గ్రామీణ సమాజాలు అందరు జాగ్రత్తగా, అప్రమత్తంగా మారుతున్నారు. పిల్లల భద్రతను కాపాడే విధానాలు ప్రతి స్థాయిలో అమలు అవుతున్నాయి. చిన్నారి కన్నీరు ఇక మౌనంగా ఉండక అది సమాజానికి, చట్టానికి ఒక స్పష్టమైన హెచ్చరికగా నిలిచింది. ఫోక్సో అమలుతో నేరాలు తగ్గు ముఖం పట్టాయి. బాధితులకు భరోసా పెరిగింది, సమాజంలో న్యాయం బలపడింది.

**చట్టం అమలులోకి ఎప్పుడు వచ్చింది.. :** పిల్లలపై లైంగిక హింస, వేధింపులు, దుర్వినియోగం వంటి దారుణాలను నివారించడానికి రూపొందించబడిన ఫోక్సో, పిల్లల రక్షణ చట్టం, 2012లో అమలులోకి వచ్చింది. ఈ చట్టం చిన్నారులు భద్రతను ప్రధానంగా భావిస్తూ, 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను గట్టి శిక్షలతో కట్టడి చేయడానికి, బాధితుడి గోప్యత, మానసిక భద్రతను పరిరక్షించటానికి, కేసుల వేగవంతమైన విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడానికి, మరియు పోలీస్, వైద్య, న్యాయ సంస్థల సమన్వయంతో నేరాలను వెంటనే నిరోధించడానికి రూపొందించబడింది. దీనివల్ల సమాజంలో అవగాహన పెరిగి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సమాజం అందరూ చిన్నారులను రక్షించడానికి ముందుకు రావడంతో నేరస్తులలో భయం ఏర్పడింది.

**చట్టంలోని ప్రధాన అంశాలు.. :** ఫోక్సో, అంటే పిల్లల పై లైంగిక హింసను నివారించే చట్టం, 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను రక్షించడం, చిన్నారిపై లైంగిక దాడులు, వేధింపులు, దుర్వి నియోగం జరిగినా "సమ్మతి" ఉన్నా లేకున్నా కఠినంగా శిక్ష విధిం చడం, బాధితుడి గోప్యత, మానసిక భద్రతను కాపాడటం, కేసుల వేగవంతమైన విచారణ కోసం ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడం, పోలీస్, వైద్య, న్యాయ సంస్థల సమన్వయంతో నేరాలను వెంటనే నిరోధించడం, తక్షణంగా కేసులు నమోదు చేసుకోవడం, సాక్ష్యాలను సాంకేతికంగా సురక్షితం చేయడం, అవగాహన కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులను, సమాజాన్ని హెచ్చరించడం పలు అంశాలు ఇందు లో రూపొందించబడ్డాయి. ఈ చట్టం సమాజంలోనీ నేరస్తులలో భయం, బాధితులలో భరోసా, చిన్నారుల రక్షణలో విజయం సృష్టిస్తోంది.

**శిక్ష తీవ్రత.. :** నేరస్తులపై కఠినమైన శిక్షలు విధించడం ద్వారా సమాజంలో న్యాయాన్ని బలపరుస్తుంది. చిన్నారిపై లైంగిక దాడులు, వేధింపులు, చేసిన వ్యక్తి యొక్క స్థితి, దాడి తీవ్రత, బాధితుడి వయస్సు, మానసిక పరిస్థితి,అంశాలను జాగ్రత్తగా పరిశీలించి, జీవిత ఖైదు, మరణదండన వంటి అత్యంత తీవ్ర శిక్షలను కూడా నిర్ణయించడం, కొద్దిపాటి దాడులకు కూడా కొన్ని సంవత్సరాల కఠిన ఖైదు విధించడం జరుగుతుంది. ఈ చట్టం ద్వారా కేసు నమోదు అయితే చాలా కఠినమైన శిక్షలను నిందితుడు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

**సామాజిక ప్రభావం.. :** ఈ చట్టం యొక్క అమలు సమాజంపై విప్లవాత్మక ప్రభావం చూపింది. చిన్నారుల భద్రత కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలలు, గ్రామీణ మరియు నగర సమాజం మొత్తం అప్రమత్తమవుతూ, ఫిర్యాదు చేయడంలో ముందుకు వస్తున్నారు, అవగాహన కార్యక్రమాలు, హెల్ప్ లైన్లు, సురక్షిత వాతావరణం ఏర్పాట్లతో పిల్లలపై దాడులను తగ్గించడానికి దోహదపడుతున్నాయి. నేరస్తులలో భయం పెరగడం వల్ల నేరం చేయడానికి వెనకాడుతున్నారు. ఈ చట్టం ద్వారా సమాజంలో న్యాయం, బాధితులకు భరోసా, చిన్నారులకు రక్షణ దొరుకుతుంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా అవగాహన కార్యక్రమాన్ని విప్లవంగా ముందుకు తీసుకువెళ్తే రాబోయే తరాలలో చిన్నారులపై లైంగిక దాడిని సమూలంగా నాశనం చేయవచ్చు.

# వేడెక్కిన తిరువూరు రాజకీయం

## -ఎంపీ ఎమ్మెల్యే మధ్య వారు



**తిరువూరు,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** గత కొన్నాళ్లుగా తిరువూరు నియోజకవర్గంలో రాజకీయ రచ్చ రగులుతుంది ఎంపీ ఎమ్మెల్యే మధ్య వర్గ పోరు మాటల యుద్ధం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఎప్పటికప్పుడు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లోకి ఎక్కటం పరిపాటి ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఎమ్మెల్యే వర్గంగా ఎంపీ వర్గంగా కొనసాగుతున్నారు వ్యాపార లావాదేవీలలో ఎంపీ ఎమ్మెల్యేకి విభేదాలు రావటంతో ఎంపీ కేశినేని చిన్ని ఈ నియోజకవర్గంపై పట్టు సాధించాలని ఎక్కువ ఫోకస్ తిరువూరు నియోజకవర్గం పై పెట్టి ఎమ్మెల్యే ప్రాధాన్యత తగ్గించాలని చక్రం తిప్పుతున్నాడు ఎమ్మెల్యే ఎంపీ ప్రతి కార్యక్రమానికి దూరంగా ఉండటం ఎంపీ సారథ్యంలో పట్టణంలో మండల పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గైహాజరయ్యారు తనకు తన వర్గీయులకు ఎంపీ సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ఎమ్మెల్యే తన పనులకు పదును పెట్టాడు కొత్తూరు లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంపీ ఆఫీసులో నుండి డబ్బులు తీసుకుని పదవులు అమ్ముకుంటున్నారని ఘాట్ అయిన వ్యక్తం చేశాడు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఎంపీ వర్గీయులు పార్టీ ఆఫీసులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు అన్ని వాస్తవం మట్టి ఇసుక అమ్ముకున్నది నీవు రేషన్ బియ్యం మాఫియా నడిపేది నీవు నియోజకవర్గంలో పార్టీ పరువు తీసింది నీవు మా దగ్గర అన్ని పక్క ఆధారాలు ఉన్నాయని ఎమ్మెల్యే పే త్రివర ఆరోపణ చేశారు నిన్న జరిగిన ఎంపీ నియోజకవర్గ పర్యటనలో ఎంపీ కేశినేని చిన్ని విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నాపై చేసిన ఆరోపణలు అసత్యము నేను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు వర్గరాజకీయాల నడపలేదు ఎమ్మెల్యే ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నాడు అన్ని నాకు తెలుసు నేనేమిటో విజయవాడ ప్రజలందరికీ తెలుసు నేను నీతిగా ఉంటున్నాను అని ఎంపీ తెలియజేయడంతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎన్నికల ముందు ఎంపీకి ఐదు కోట్ల రూపాయలు డబ్బులు ఇచ్చానని బహిరంగంగా సోషల్ మీడియాలో బ్యాంక్ ట్రాన్సాక్షన్ పెట్టటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ పార్టీ అధిష్టానం దీంతో ఎంపీ ఎమ్మెల్యే మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గు మంటుంది ఈ పరిణామంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నాయకుల్లో అయోమయం ఏర్పడింది

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన జి ఐ ఎస్ టి ప్రతినిధి బృందం





**జి.కొండూరు,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ (RySS) ద్వారా అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ (APCNF) కార్యక్రమ క్షేత్రాలను (జి ఐ ఎస్ టి) ప్రతినిధి బృందం ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం లోని చెవుటూరు గ్రామం లో అక్టోబర్ 24వ తేదీ శుక్రవారం సందర్శించింది. గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ సస్టైనబిలిటీ (జి ఐ ఎస్ టి) చైర్పర్సన్ ఆంద్రే హాఫ్ మాన్, రొజాలీ హాఫ్ మాన్, సీఈఓ పవన్ సుఖ్దే తో పాటు గ్లోబల్ అలయన్స్ ఫర్ సస్టైనబుల్ ప్లానెట్ (GASP) సెక్రటరీ జనరల్ సత్య ఎస్. త్రిపాఠి లు ప్రతినిధుల బృందంలో ఉన్నారు.ప్రపంచవ్యాప్తం గా సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థ కోసం కృషి చేస్తున్న ఈ ఉన్నత స్థాయి బృందం, APCNF అమలు విధానం, ఫలితాలు మరియు గ్రామీణ జీవనోపాధులపై ప్రకృతి వ్యవసాయ ప్రభావాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ (RySS) ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్ కుమార్ బృందాన్ని స్వాగతించి ప్రకృతి వ్యవసాయ తొమ్మిది సార్వత్రిక సూత్రాల"ను వివరించారు. అనంతరం ప్రతినిధులు గ్రామంలోని బయో రిసోర్స్ సెంటర్ను సందర్శించి, ప్రకృతి వ్యవసాయ రైతులకు అవసరమైన జీవ ఉత్ప్రేరకాలు మరియు ఇతర ఇన్పుట్ల తయారీ, సరఫరా విధానాలను తెలుసుకున్నారు.జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శంకర్ నాయక్ జీవ ఉత్ప్రేరకాల తయారీ, విత్తన శుద్ధి, విత్తన గుళికల తయారీ వంటి పద్ధతులను వివరించారు. రైతులు ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (PMDS) ద్వారా మెరుగైన నేల ఆరోగ్యం, పంటల అభివృద్ధిపై తమ అనుభవాలను పంచుకున్నారు.ప్రకృతి వ్యవసాయ ఎగ్జిబిషన్ మరియు ఫుడ్ బాస్కెట్ స్టాల్ ను కూడా బృంద సభ్యులు సందర్శించారు. 'హోమ్ న్యూట్రిగార్డెన్" రసాయనరహిత, పోషక వైవిధ్యంతో కూడిన ఆహారం కుటుంబ ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో వివరించారు.వెంకట రమణమ్మ పెరటి తోటతో పాటు మరియు పూర్ణచంద్రరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పత్తి పంటను సందర్శించారు.రైతు సాధికార సంస్థ థీమాటిక్ లీడ్ సుధాకర్ రసాయన వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలలో మధ్య తేడాలను తెలియజెప్పి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా పంట నాణ్యత, దిగుబడి, బ్రిక్స్ విలువలు మెరుగయ్యాయని వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు రైతుల ను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించే విధానాలు, ఏడాది పొడవున పెరటి తోటల పెంపకం గురించి చర్చించారు.ఈ పర్యటనలో జే డి ఏ విజయ కుమారి, థీమాటిక్ లీడ్ చంద్ర శేఖర్, సీనియర్ కన్సల్టెంట్ విశ్వేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ఐ ఎస్ టి ప్రతినిధి బృందానికి ఘన సత్కారం:** మండలంలోని చెవుటూరు గ్రామ సర్పంచ్ పిన్నిబోయిన శ్రీదేవి, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఐ ఎస్ టి (GIST) ప్రతినిధి బృందాన్ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలియోను అంతం చేయండి..

## -గుడివాడ ఆదిత్య కళాశాల విద్యార్థులచేత ర్యాలీ కార్యక్రమం..




**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ పోలియో దినోత్సవం సందర్భముగా ఆదిత్య కళాశాల విద్యార్థులచేత "పోలియోను అంతం చేయండి" అనే నినాదం తో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్ రవీంద్ర బాబు ప్రారంభిస్తూ పోలియో అని సాధారణంగా పిలవబడే 'పోలియోమైలెటిస్' అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగి, నాడీ మండలాన్ని దెబ్బ తీసే ఒక వ్యాధి అని కడుపులోగాని, గొంతులోగాని ఈ వ్యాధి క్రిములు ఒక సారి ప్రవేశిస్తే, అధిక సంఖ్యలో వృద్ధిపొందుతూ, క్రమంగా వ్యాధి బాగా ముదురుతుంది. అధిక సంఖ్యలో ఉత్పత్తి అయిన క్రిములు రక్తంలో కలసిపోతాయి. రక్తంలో కలిసిన క్రిములు ముఖ్యంగా నరాలలోని జీవకణాలను బాధిస్తాయి. అందువల్ల నాడి మండలం దెబ్బతిని కదల్చడానికి వీలులేకుండా కండరాలు బిగుసుకు పోతాయి అని తెలియ చేసినారు. ఈ కార్యక్రమము లో ఎన్ఎస్ఎస్ పి.ఓ. సతీష్ చంద్ర, కోఆర్డినేటర్ జీవన్, లైబ్రేరియన్ శరత్ తదితరులు పాల్గొన్నారు



ఉమ్మడి కృష్ణా జిల్లాలో డివిజనల్ పిఆర్ఓగా, జిల్లా సమాచార శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించి మీడియా మిత్రులకు ఆత్మీయ అధికారిగా నిలచి, అసిస్టెంట్ డైరెక్టర్ గా ప్రమోషన్ పొంది రాష్ట్ర కార్యాలయంలో ఏ.డి. గా పనిచేస్తున్న మోహన్ రావును సత్కరించిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) రాష్ట్ర, జిల్లా నాయకులు
-విజయవాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :

# పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది..

## -ఎన్.టీ.ఆర్. జిల్లా కలెక్టర్ జి. లక్ష్మి శ...




**పెనుగంచిప్రోలు, అక్టోబరు 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల లోని సుబ్బాయి గుడెం లో శుక్రవారం జిల్లా కలెక్టర్ జి. లక్ష్మి శ గోకులాలను పరిశీలించారు. సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) ల సక్రమ నిర్వహణకు ఆదేశించి న్నారు. పాడి రైతులను నిర్వహణలో భాగస్వామ్యుల్ని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 2018-19 సంవత్సరంలో మెగా గోకులాల పేరిట నిర్మాణం చేపట్టిన సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) లను సక్రమంగా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెంలలోని సామాజిక పశువుల చావిడి (కమ్యూనిటీ క్యాటిల్ షెల్టర్) లను కృష్ణ జిల్లా మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్ది శ్రీనివాసరావు తో కలసి కలెక్టర్ లక్ష్మి శ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ఏడు సామాజిక పశువుల చావిడుల నిర్మాణాన్ని గతంలో చేపట్టారని, అవి వివిధ స్థాయిల్లో ఉన్నాయని చెప్పారు. నాడు మెగా గోకులం పేరిట ఒక్కోదాని నిర్మాణానికి ఇరవై ఒక్క లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపారని చెప్పారు. ఒక్కో షెల్టర్లో 20 పశువులకు ఆశ్రయం కల్పించాలన్నది లక్ష్యమని తెలిపారు. వసతిలేని పాడి రైతులకు ప్రయోజనం కలిగించాలన్న ఉద్దేశ్యంతో వీటి నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. వీటిని సక్రమంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాడి రైతులను ఈ షెల్టర్ల నిర్వహణలో భాగస్వాములు చేయాలని చెప్పారు. పాడి రైతులందరినీ ఒక బృందంగా ఏర్పాటు చేసి నిర్వహణ బాధ్యతలను ఆ బృందానికి అప్పగించాలన్నారు. వీటిని పశు వసతి కేంద్రం (కాటిల్ హాస్టల్)గా అభివృద్ధి చేసి వసతి తో పాటు పశువులకు అవసరమైన మేత, దాణా కూడా సమకూర్చాలని చెప్పారు. వ్యవసాయంతో పాటు పాడి కూడా ఉండాలని, అప్పుడే రైతు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఆ ఉద్దేశంతోనే సామాజిక పశువుల చావిడి లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని పాడి పరిశ్రమ అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుం దని అన్నారు.సుబ్బాయి గూడెంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. దీనిని సక్రమంగా నిర్వహించాలని, సామాజిక పశువుల చావిడి నుంచి వచ్చే పశువ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డ్వామా పీడీ రాము, పెనుగంచిప్రోలు తహసీల్దార్ శాంతి లక్ష్మి, ఎంపీడీవో జి శ్రీను, ఏపీడి లక్ష్మీ కుమారి, పశు వర్ధక శాఖ డిడి, ఏడీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రిలాక్స్ సెంటర్ ప్రారంభం.. ఆరోగ్య గుడివాడకు శుభారంభం..

## -మసాజ్ చైర్తో శరీరానికి సత్వర రిలాక్సేషన్.. ప్రారంభించిన స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు..



**గుడివాడ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్లో స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, టి.డి.పి. నేత చెరుకూరి జగన్మోహన రావు గారు మరియు డా॥ గోర్జి సత్యనారాయణ లు ఆర్.పి. రిలాక్స్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ గుడివాడ పట్టణములో ఈ తరహా రిలాక్స్ సెంటర్ను ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని తెలిపినారు. అంతే కాకుండా గుడివాడ దినదినా అభివృద్ధి చెందుతున్న తరుణములో ఇలాంటి రిలాక్స్ సెంటర్లు ఏర్పాట్లు మంచిదని కొనియాడారు. డా॥ గోర్జి సత్యనారాయణ మాట్లాడుతూ మసాజ్ కుర్చీల వల్ల ఒత్తిడి తగ్గి, కండరాల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా మంచి నిద్రకు సహాయపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు పొట్లూరి కృష్ణారావు, వసంతవాడ దుర్గారావు అలాగే పలువురు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వివాదాల పరిష్కారంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కొలికలపూడి అనుచిత వ్యాఖ్యలు

- నందిగామ నియోజకవర్గాన్ని, ప్రజాప్రతినిధులను అనవసర వివాదాల్లోకి లాగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము
- తంగిరాల సౌమ్య ఎమ్మెల్యే & ప్రభుత్వ విప్



**నందిగామ,అక్టోబరు 24 (వార్తాప్రభ) :** తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తమ వివాదాలను సమర్థించుకోవడానికి మా నందిగా మ నియోజకవర్గాన్ని, ఇక్కడి ప్రజాప్రతినిధులపై అసత్య ఆరోపణలతో అకారణంగా వివాదంలోకి లాగాలని ప్రయత్నించిన తీరు తీవ్ర అభ్యంతర కరం, దురదృష్టకరం అని ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నుండి విడుదలైన ఓ ప్రకటనలో నిన్నటిదాకా 'నా దైవం' అంటూ కీర్తించిన ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని)పై అర్ధరహితమైన నిందలు వేయడాన్ని కూడా తంగిరాల సౌమ్య ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాజకీయ అపరిపక్వత: తన ఒంటికి అంటిన బురదను ఇతరులకు రుద్దాలని చూడడం తిరువూరు ఎమ్మెల్యే దిగజారుడు తనమని అన్నారు.ఏ ప్రజా ప్రతినిధి అయినా తమ సమస్యలను, నియోజకవర్గ అంశాలను పార్టీ యొక్క అంతర్గత వేదికల్లో, అధిష్టానం వద్ద మాత్రమే చర్చించి సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఈ కనీస రాజకీయ క్రమశిక్షణను విస్మరించి, తన ఒంటికి అంటుకున్న 'బురద'ను కడుక్కోవడానికి బదులు, దాన్ని పక్కవారిపైనా పూయాలని చూడటం రాజకీయ అపరిపక్వతకు పరాకాష్ట. మీడియాలో బహిరంగ చర్చల ద్వారా వ్యక్తిగత సమస్యలు జటిలమవుతాయే తప్ప, పరిష్కారం లభించవున్న అని ఆమె హితవు పలికారు.ఈ రకమైన క్రమశిక్షణా రాహిత్యం పార్టీ ప్రతిష్టకు తీరని భంగం కలిగిస్తుంది. ఇది తక్షణమే ఆగిపోవాలని అధిష్టానం దృష్టికి తెలియజేస్తున్నాను.

**నందిగామకు చిన్నితో అనుబంధం: అసత్య ప్రచారానికి అతీతమైన దృఢబంధం..**
విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో నందిగామ ఎమ్మెల్యేగా నాకు, మా నియోజకవర్గానికి ఎలాంటి విభేదాలు లేవని, మా మధ్య అత్యంత సమన్వయం ఉందని సగర్వంగా తెలియ చేస్తున్నాను.అభివృద్ధి సారథ్యం.మా నందిగామకు కొత్త దశ-దిశ నిర్దేశించే అనేక ముఖ్యమైన ప్రాజెక్టుల వెనుక చిన్ని కృషి అమూల్యమైనది. వంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం, ఆయుష్ హాస్పిటల్, రైల్వే లైన్ అభివృద్ధి, అలాగే తాగునీటి మరియు సాగునీటి పథకాల పునరుద్ధరణకు నిధుల కేటాయింపులు సాధించడంలో ఆయన పాత్ర అత్యంత విలువైనది. మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారిని మొట్టమొదటిసారి 'పి ఫోర్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి నందిగామకు తీసుకురావడంలో ఎంపీ గారి సహకారం కీలకమన్నారు. ఇలాంటి దృఢమైన సహకార అనుబంధంపై విభేదాలున్నట్లు అసత్య ప్రచారం చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించాలనే నిస్సిగ్గు ప్రయత్నం తప్ప మరొకటి కాదు.లి నిరాధార ఆరోపణలు: ఇసుక, మున్సిపల్ ఎన్నికల వాస్తవాలు:మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికల విషయంలో కొలికపూడి గారు చేసిన వ్యాఖ్యలు నిజం లేని ఆరోపణలు. సమాన స్థాయి కలిగిన సీనియర్ నాయకులలో సమతుల్యత సాధించడానికి కొంత సమయం పట్టింది అంతే పార్టీ మార్గదర్శకాలు, సూచనలను అనుసరించి, ఎంపీ చిన్నితో సంపూర్ణ ఏకాభిప్రాయంతోనే తుది నిర్ణయం తీసుకున్నాము ఇందులో ఎవరి జోక్యం, విభేదాలు లేవనేది వాస్తవం నందిగామ ప్రజలందరికీ తెలుసు.ఇక, ఇసుక గురించి ఆయన మాట్లాడిన వ్యాఖ్యలు అర్ధరహితం. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉన్న చోట ఉచితంగా తోలుకెళ్తున్న సందర్భంలో, అది అక్రమ ఆదాయం అయ్యే అవకాశమే లేని పరిస్థితి ఉంది. వాస్తవాలు తెలియకుండా బురద జల్లాలనే ధోరణిని తీవ్రంగా నిరసిస్తున్నాము.వ్యక్తిగత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కొలికలపూడి మీడియాలో నిరాధారమైన ఆరోపణలతో ఇతరులను వివాదాల్లోకి లాగాలనే వైఖరిని మేము మరోసారి తీవ్రంగా ఖండిస్తున్నాము. పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ఈ తరహా వ్యాఖ్యలు వెంటనే నిలిపివేయాలంటూ తంగిరాల సౌమ్య తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188